



# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవీ

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :251 05 బుధవారం ఆగస్టు 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari




## సిఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత ముఖ్యం

- బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్4( ప్రజా వీక్షణం ):

తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) వ్యవస్థపై పౌర సరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. సీఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత, సాంకేతిక సంస్కరణలపై చర్చిం చారు. గత 10-12 ఏళ్లుగా సీఎం ఆర్‌లో జరిగిన వ్యవహారాలపై లోతుగా పరిశీలన చేపట్టారు. ప్రభు త్వానికి సీఎంఆర్ బకాయిలు చెల్లిం చని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్య లు తీసుకోవాలని ఈ సమా వేశంలో నిర్ణయించినట్లు సమాచారం.

...మిగతా 2 లో...

# ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

## - ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం




హైదరాబాద్,ఆగస్ట్4ప్రజా వీక్షణం ):

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ్-÷బైర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ్-÷బైర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ పక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ్-÷బైర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.



## ట్రంప్ సుంకాల నిర్ణయాలపై చిక్కులు

- న్యాయస్థానాల్లో సవాల్ చేసిన 25 రాష్ట్రాలు

వాషింగ్టన్,ఆగస్ట్4( ప్రజా వీక్షణం ):

సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న నిర్ణ యం ఇప్పుడు న్యాయపరమైన చిక్కు ల్లో పడింది. భారత్‌తో సహా 60 భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన కొత్త పన్నులను సవాలు చేస్తూ..

...మిగతా 2 లో...




## అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

- డిసిపి ఆనంద్‌బాబును ఎందుకు బదిలీ చేశారు
- రాహుల్‌పై విమర్శలు చేస్తే ఇలాగే వదిలేస్తారా
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌పై కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్4( ప్రజా వీక్షణం ):

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యం తరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యా నించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలం గాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొ న్నారు. మంగళవారం కిషన్‌రెడ్డి మీడి యాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు.

...మిగతా 2 లో...



## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

- మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు

హైదరాబాద్,ఆగస్ట్4( ప్రజా వీక్షణం ):

బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.

...మిగతా 2 లో...

## కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది: కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్4( ప్రజా వీక్షణం ):

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ.. వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వ రరావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళే శ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు.

## ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

- బిజెపి సహా అన్ని పార్టీలకు ఇక ముప్పే

పాట్నా,ఆగస్ట్4( ప్రజా వీక్షణం ):



బీహార్‌లో బిజెపి తీరును ప్రజలు వ్యతిరేకిసక్తున్నారనడానికి బాంకీపూర్ ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమని చెప్పాలి. బిజెపి కంచుకోటను వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బద్దలు కొట్టారు. నిజానికి అక్కడ ప్రజలు బిజెపి పట్లా అదే విధేయతను ప్రకటిం చడం లేదని తేలింది. బాంకీపూర్‌ను నిలబెట్టుకోవడం కోసం బీజేపీ అన్ని అడ్డదారులూ తొక్కిందని, పోలీసు ఉన్నతాధికారులు దానికి ఏజెంట్లుగా పనిచేశారని, తన పార్టీ కార్యకర్తలను జైళ్ళలో కుక్కారని ప్రశాంత్ కిశోర్ పెద్ద పెద్ద ఆరోపణలు చేశారు. అయినా బిజెపి గెలవలేక పోయిందని విమర్శించారు. ఐదేళ్ళక్రితం ఎన్నికల వ్యూహకర్త పాత్రకు స్వస్తిచెప్పి, రెండే ళ్ళపాటు బిహార్ అంతా కాలినడకన కలయదిరిగి, ఒక ఆదర్శవంతమైన మేనిఫెస్టోతో ఆయన రాజకీయ రంగప్రవేశం చేశాడు. తాను ఎన్నికల్లో నిలబడకుండా, ఓ ఐదు అసెంబ్లీ స్థానాలు మినహా అన్నింటిలోనూ తన పార్టీ అభ్యర్థులను నిలబెట్టాడు. ఓ మూడున్నరశాతం ఓటువాటా దక్కింది కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవలేదు. ఆ ఘోర పరాజయం నుంచి ఏడాది తిరిగేసరికి ఇప్పుడు దక్కిన విజయం ఆయనకు పెద్ద ఉపశమనం. తాను ఇప్పుడు ఓడినా పోయేదేమీ లేదని, ఒకవేళ నెగ్గితే, ఏకంగా బీజేపీ అధ్యక్షుడి కుటుంబాన్ని ఢీకొని, కంచుకోటను స్వాధీనం చేసుకున్న ఘనత దక్కుతుందని పీకే అనుకొనివుంటారు.

...మిగతా 2 లో...

## అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

- ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు
- కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్
- సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్4( ప్రజా వీక్షణం ):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

...మిగతా 2 లో...

## నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ




- 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం
- 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు
- కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు
- కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం
- ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్4( ప్రజా వీక్షణం ):

ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వ హించి పెద్ద ఎత్తున మసాలా దిను సులు స్వాధీనం చేసుకున్నారు. నగరం లో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీ నం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసా లా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసు కున్నట్టు చెప్పారు.

...మిగతా 2 లో...

## చర్చలకు రాకుండా మోసపూరిత వ్యవహారం...

- ఇరాన్‌కు మరోమారు ట్రంప్ అల్టిమేటం
- ఇరాన్‌ను లొంగదీసుకునే ప్రత్యామ్నాయాలపై గురి

వాషింగ్టన్,ఆగస్ట్4( ప్రజా వీక్షణం ):



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ నాయకత్వానికి అల్టిమేటం ఇచ్చారు. అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని.. అలాకాకపోతే పూర్తిగా లొంగిపోవాలని తేల్చి చెప్పారు. సోమవారం తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ది ట్రూత్ సోషల్‌లో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ఇరాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఇరాన్ చర్చల కోసం తమను ప్రాధేయపడిందని, ఇప్పుడు బహిరంగంగా చర్చలు కుదరవంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ దీన్ని అంగీకరించినా.. అంగీకరించకపోయినా.. దశాబ్దాలుగా వాళ్లు సృష్టించిన ఓ సమస్యకు పరిష్కారం గురించి మేము మాట్లాడుతున్నాం. హోర్ముజ్‌పై తమ నియంత్రణ కొనసాగుతుందని ఇరాన్ నాయకత్వం ఎప్పటిలాగే వ్యర్థమైన మాటలు చెబుతోంది.

...మిగతా 2 లో...

# సంపాదకీయం

## బిజెపి ఆత్మపరిశీలనకు ఇదే సమయం !

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మేల్కోవాల్సిన సమయం వచ్చింది. ఇక్కడ బిజెపి అంటే మోడీ, అమిత్ షా మాత్రమే అని చెప్పుకోవాలి. ఎందుకంటే అధికారంలోనూ, పార్టీలోనూ ఈ ఇద్దరిదే పెత్తనం కనుక వీరిద్దరు మేల్కొంటే బిజెపి మేల్కొన్నట్లుగానే చూడాలి. ఎందుకంటే బిజెపి పాలనలో ప్రజల పట్ల మెల్లగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. వీటిని ఆ ఇద్దరు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ఉప ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో బిజెపి కేవలం గుజరాత్‌లో ఒక్కసీటు మాత్రమే గెల్చుకోలిగింది. బీహార్, మధ్యప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నా, అక్కడ గెలవలేదు. సాధారణంగా అధికారంలో ఉన్నచోట ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుస్తారు. కానీ అనూహ్యంగా బిజెపి పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబర్చారు. మొన్నటికి మొన్న నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు గళమెత్తారు. విద్యార్థుల పార్లమెంటు ముట్టడి గర్జనకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే చేయక తప్పని పరిస్థితి వచ్చింది. ఇది తమ ఎత్తుగడే అని బిజెపి నేతలు సమర్థించుకున్నా అంతిమంగా విజయం విద్యార్థుల వైపే ఉంది. తాము ఎన్నుకున్న ప్రభుత్వాలే తమ భవిష్యత్తును నట్టేట ముంచుతుంటే ఓపిక, సహనం నశించి తీవ్రమైన ఆవేదన, ఆవేశం, ఆక్రోశంతో యువత రగిలి చేసిన పోరాటంగా దీనిని చూడాలి. ప్రారంభంలో విద్యార్థుల పోరాటాన్ని బేఖాతరు చేసిన ప్రధాన మీడియా చానెళ్లు కూడా తదనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో మేల్కొన్నాయి. వారి పోరాటాన్ని గుర్తించక తప్పలేదు. ఈ పోరాటం వెనక ఎవరు ఉన్నారన్నది తెలుసుకుంటూనే, విద్యార్థుల్లో ముఖ్యంగా యువతలో నిద్రాణంగా ఉన్న ఆక్రోశాన్ని కూడా గుర్తించాలి. అందుకే బిజెపి నేతలు విదేశీ హస్తం ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవడం ఒక ఎత్తయితే..యువతలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆందోళనలను కూడా గుర్తించాలి. విద్యార్థులు చేసిన ఏ ఉద్యమం కూడా విఫలమైనట్టు ప్రపంచ చరిత్రలో లేదు. అది వివిధ దేశాల స్వాతంత్య్ర ఉద్యమాల నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు ఇప్పుడు కాక్రోచ్‌ల ఉద్యమం వరకు రుజువైంది. విద్యార్థులు, యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలూ, పార్టీలూ మనుగడ సాగించలేవు. ఎంతటి బలమైన నియంతృత్వ ప్రభుత్వమైనా విద్యార్థుల పోరాటానికి తారుమారైన చరిత్ర ఉంది. విద్యార్థులే కదా అని అలుసుగా తీసుకుంటే అధికారం గల్లంతవుతుంది. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, ఇతర ఆఫ్రికా దేశాల్లో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను చూసిన తరవాత మనం కూడా జాగ్రత్త పడాలి. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో భవిష్యత్తులో రాకుండా ఉండాలంటే సమస్యలను పక్షపాత ధోరణితో సాగదీయకుండా పాలకులు, ప్రభుత్వాలు పరిష్కరించాలి. అధికారం శాశ్వతం అనుకుంటే... వారి రాజకీయ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర స్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయంగా అణచివేయబడ్డ అనేక సామాజిక వర్గాల నుంచి ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తించాలి. ఇకపోతే ఇదొక్కటే అనుకుంటే పొరపాటు. ఎన్నికల్లో కూడా ప్రజలు మెల్లగా మోడీ పాలనపై వ్యతిరేకత వ్యక్త పరుస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 242 సీట్లకు పరిమితం చేశారు. ఇదే మొదటి హెచ్చరిక. ఇక ఇప్పుడు తాజా ఉప ఎన్నికల ఫలితాలు మరో హెచ్చరికగా చూడాలి. చాపకింద నీరులా ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గుర్తించాలి. పాలనలో మూస పద్దతి నుంచి బయటపడాలి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పన్నులు వంటివి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఆస్పత్రులు, విద్యారంగం మరీ దిగజారి పోతున్నాయి. సమాజంలో ప్రతి ఒక్క రంగం జనాలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నాయి. వీటిని తక్షణం సమీక్షించుకోక పోతే ఇది పెను ఉప్పెనలా విరుచుకు పడడం ఖాయం. ఎందుకంటే ఉప ఎన్నికలు, విద్యార్థుల ఆందోళనలను బిజెపి నేతలు సీరియస్‌గా తీసుకుని సమీక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఇది. బిహార్‌లోని బాంకీపూర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విజయం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ఉప ఎన్నికలో ఆయన నీరజ్‌కుమార్ సిన్హా అనే బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించి ఉండవచ్చు. కానీ, నిజానికి ఆయన ఓడించింది బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌నే అని గుర్తించాలి. ఒక్క నితిన్‌నే కాదు మోడీ, అమిత్ షాలను అని కూడా గుర్తించాలి. పదిహేనేళ్ళ క్రితం వరకూ పాట్నా వెస్ట్‌గా ఉన్న ఈ అర్బన్ అసెంబ్లీ స్థానాన్ని వరుసగా ఐదుసార్లు ఘనంగా నెగ్గుకొచ్చిన నితిన్ నబీన్ రాజ్యసభకు తరలడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయ్యింది. దీనికితోడు, బీజేపీ అధ్యక్షుడి కంటే ముందు ఆయన తండ్రి కిశోర్ ప్రసాద్‌సిన్హా సైతం ఏకబిగిన పలుమార్లు గెలుచుకున్నస్థానం కావడంతో ఈ శాసనసభ ఉపఎన్నిక ఫలితం యావత్ దేశాన్ని ఆకర్షించింది. బిహార్‌లో సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని తొలి బీజేపీ ప్రభుత్వానికి ఎదురైన తొలి ఎన్నికల పరీక్ష ఇది. కాయస్థ, భూమిహార్, రాజ్‌పుట్ ఇత్యాది అగ్రకులాల సంఖ్యాబలం గణనీయంగా ఉన్న ఈ స్థానం చేజారిపోవడం కచ్చితంగా ఆ పార్టీ పెద్దలకు ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఎన్నికల్లో ఆర్జేడీ అభ్యర్థిపై నితిన్ నబీన్ యాభైవేల మెజారిటీతో గెలిచారన్నది దృష్టిలో ఉంచుకుంటే ఇప్పటి పరాజయం తీవ్రత అర్థమవుతుంది. నీట్ పరీక్షలో అవకతవకలు, పిల్లల ఆత్మహత్యలు, ఉధృతంగా సాగిన జెన్‌జీ ఉద్యమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల లేమి వంటివి ఈ ఫలితాలను ప్రభావితం చేశాయని చెప్పకతప్పదు. బీజేపీకి గుణపాఠం నేర్పాలన్న లక్ష్యంతో యువతతో పాటు, వారి మనోభావాలకు అనుగుణంగా మధ్యవయసువారు, వృద్ధులు కూడా ఓట్లేశారని, అన్ని కులాలవారు, రంగాలవారు ఏకరీతిన నడిచారని విశ్లేషణలు చెబుతున్నాయి. దేశంలో ప్రతిపక్షపార్టీలు బలహీనంగా ఉండవచ్చు, కానీ, ప్రతిపక్ష స్థానం మాత్రం బలంగానే ఉంది అంటూ పీకే చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఇవి కొన్ని హెచ్చరికలు మాత్రమే. అలాగే ఆత్మపరిశీలన చేసుకోవడానికి వచ్చిన అవకాశంగా బిజెపిలోని మిత్రద్వయం గుర్తించాల్సిన సమయమిది. దేశంలో పాలన బాగుందని తమకు తాము భుజాలు ఎగరేసుకుంటే సరికాదు. ప్రజలు ఏమనుకుంటున్నారో అన్నది తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా విద్యార్థుల కోణంలో విద్యారంగంలో గణనీయమైన మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి, ఉద్యోగ రంగాల్లో మార్పులను తీసుకుని రావాలి. యువత వీటికోసం ఎదురు చూస్తోంది. పన్నులు, ధరలు, విద్యారంగ దోపిడీ, వైద్యరంగంలో దోపిడీ గురించి సామాన్య ప్రజలు సైతం ఆగ్రహంగా ఉన్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించగలిగినవే. రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులతో ప్రజలకు పాలనను చేరువ చేయగలిగే సమర్థతను ప్రదర్శించగలిగిన్పుడే బిజెపి మనుగడ కొనసాగుతుంది.

## చర్చలకు రాకుండా మోసపూరిత వ్యవహారం...

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌ను టార్గెట్ చేసేందుకు కొత్త మార్గాలు వెతకాలని అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చి, దాని అణు కార్యక్రమాలను నిలిపివేసేలా చేయడం కోసం వినూత్న, సంప్రదాయేతర సూచనలు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దీంతో ఇప్పటి వరకు టెహ్రాన్‌పై దాడులకు వాషింగ్టన్ అమలు చేసిన వ్యూహాన్ని సెంట్రల్ కమాండ్ అధికారులు పునఃపరిశీలిస్తున్నారని సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేపడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతవారం హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ జోక్యంతో భీకర దాడుల నుంచి ట్రంప్ వెనక్కి తగ్గారు. కాగా.. అధ్యక్షుడి హెచ్చరికల కంటే ముందే అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌ను తిరిగి చర్చలకు తీసుకురావడమే లక్ష్యంగా అమెరికా కొన్ని వారాలుగా నిరంతర వైమానిక దాడులు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఒప్పందం కుదిరే సూచనలు కనిపించకపోవడంతో.. టెహ్రాన్‌ను శిక్షించడంపై అగ్రరాజ్యం ఇప్పుడు దృష్టి సారించినట్లు సమాచారం.ఒప్పందంపై తుది నిర్ణయానికి రావడానికి ఇరాన్‌కు 'చివరి అవకాశం' ఇచ్చామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో చేపట్టిన దాడులకంటే తీవ్రంగా ఇరాన్‌పై విరుచుకుపడడానికి తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కానీ యుద్ధం ముగింపునకు దౌత్య మార్గాలు అనుసరించాలని ఇరాన్‌తో సహా సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ చేసిన అభ్యర్థనల మేరకు సైనిక దాడిని నిలిపివేశామన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోకపోతే ఇక టెహ్రాన్‌ను వదిలే సమస్యే లేదన్నారు. మరోవైపు మంగళవారం తెల్లవారుజామున కువైట్, ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ఐఆర్‌జీసీ డ్రోన్ దాడులు చేపట్టింది.

## ట్రంప్ సుంకాల నిర్ణయాలపై చిక్కులు

మొదటిపేజీ తరువాయి

అమెరికాలోని 25 డెమోక్రటిక్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ ప్రభుత్వం తమ చట్టబద్ధమైన పరిమితులను దాటి వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ దావా వేశాయి. న్యూయార్క్‌లోని 'యుఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్'లో 25 రాష్ట్రాల కూటమి ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. వెట్టి చాకిరీ ద్వారా తయారుచేసిన వస్తువుల దిగుమతులపై సరైన నిషేధం అమలు చేయడం లేదనే ఆరోపణలతో గత నెలలో ట్రంప్ ప్రభుత్వం సుంకాలను విధించింది. భారత్ సహా దాదాపు 60 భాగస్వామ్య దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం నుంచి 12.5 శాతం వరకు కొత్త సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సుంకాల వల్ల వినియోగదారులు, వ్యాపారాలపై భారం పడుతుందన్న 25 రాష్ట్రాలు ఇప్పుడు కోర్టును ఆశ్రయించాయి. ఇంతకుముందు కూడా ట్రంప్ విధించిన అనేక సుంకాల నిర్ణయాలు అమెరికా కోర్టులలో చట్టపరమైన చిక్కులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్‌లపై నమోదైన కేసు ట్రంప్ వాణిజ్య విధానాలకు మరో పెద్ద పరీక్షగా మారనుంది.ప్రారంభంలో భారత్‌పై 12.5 శాతం టారిఫ్ విధించాలని ప్రతిపాదించినప్పటికీ.. వెట్టి చాకిరీ నిరోధక చట్టాల అమలును భారత్ వేగవంతం చేయడంతో ఈ పన్నును 10 శాతానికి తగ్గించారు. చమురు, సహజ వాయువు, ఎరువుల దిగుమతులకు, అలాగే యూఎస్-మెక్సికో-కెనడా వాణిజ్య ఒప్పందం పరిధిలోకి వచ్చే వస్తువులకు ఈ పన్నుల నుంచి మినహాయింపు ఇచ్చారు

## ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

మొదటిపేజీ తరువాయి

ఒక ఎమ్మెల్యే సీటు కంటే, దేశంలో కొద్దినెలలుగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రభావం ఓటర్లమీద ఏ స్థాయిలో ఉన్నదో, బిహార్ ఓటర్లు ప్రత్యామ్నాయం గురించి చూస్తున్నదీ లేనిదీ తేల్చుకోవాలనుకొని ఉంటారు. అగ్రకులాలతో పాటు, యాదవులు, ముస్లింలు, దళితులు, ఎంబీసీ, ఈబీసీ ఓటర్లు సైతం ప్రశాంత్‌కిశోర్‌కు ఓటుచేయడం వల్లనే 20వేల మెజారిటీ సాధ్యపడిందని విశ్లేషకుల అభిప్రాయం. సర్వసాధారణంగా ఉపఎన్నికల్లో అధికారపార్టీయే విజయాలు సాధిస్తుంది. కానీ, బిహార్ పరిస్థితి వేరు. శాసనసభ ఎన్నికల పోరుకు సారథ్యం వహించి, కూటమిని గెలిపించి, అనేక నాటకీయ పరిణామాల మధ్య అనతికాలంలోనే నితీశ్‌కుమార్ తప్పుకున్నారు. అనూహ్యంగా తెరమీదకు వచ్చిన తొలి బీజేపీ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి మీద రాష్ట్ర ప్రజల తొలి తీర్పు ఇది అని పీకే పార్టీ ఆరోపిస్తోంది. బిహార్‌తో పాటు, తన ఏలుబడిలో ఉన్న మధ్యప్రదేశ్‌లోనూ మరో స్థానాన్ని కోల్పోయిన బీజేపీకి, మోదీ స్వరాష్ట్రం గుజరాత్ ఒక్కటే ఉపశమనాన్ని ఇచ్చింది. ఇదంతా ఒక్ ఎత్తయితే బీహార్‌లో ప్రశాంత్ కిశోర్ రాజకీయ ప్రస్థానానికి పునాది పడిందని చెప్పుకోవాలి. ఈ ఒక్కసీటుతో పికె ఇక దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. బిజెపి, ఆర్జెడి, నితీశ్ పార్టీలో ఉన్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మలచుకునే సత్తా పికెకు ఉంది. రానున్న రోజుల్లో అక్కడ పికె ప్రభావం పెరిగినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు.

## అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు. సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు. వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్-2, మణుగూరు బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కొత్త బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణికి కొత్త ఆశలు వస్తాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సింగరేణిని దోచుకున్నాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## సిఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత ముఖ్యం

మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు నిర్వహించిన విజిలెన్స్ దాడులు, నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. జిల్లాల వారీగా రైస్ మిల్లర్ల పనితీరు, సీఎంఆర్ బకాయిల పరిస్థితి, డిఫాల్ట్‌ల వివరాలపై అధికారులు నివేదికలు సమర్పించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కొత్త వ్యూహాలను రూపొందించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పౌర సరఫరాల శాఖ, విజిలెన్స్, లీగల్ విభాగాల ఉన్నతాధికారులకు సమావేశానికి హాజరుకావాలని ఆదేశాలు జారీ అయ్యాయి. రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ నిధుల రక్షణెళి ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

మొదటిపేజీ తరువాయి

ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ÷ఎఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో÷-లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

మొదటిపేజీ తరువాయి

తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

## నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

మొదటిపేజీ తరువాయి

3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ- ఈం÷ ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఏఎంసీ డైరెక్టర్ జట్ల సత్యనారాయణ చొరవ :...







## తిరుమలదేవిపేట బీసీ కాలనీ తాగునీటి సమస్య పరిష్కారానికి భరోసా

**తిరుమలదేవిపేట, ఆగష్టు 4 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా, టీ.నరసాపురం మండల ం తిరుమల దేవి పేట పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. గత నాలుగు నెలలుగా మంచినీటి బోరు పాడైపోవడంతో స్థానిక కుటుంబాలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందిని గుర్తించిన జనసేన నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ జట్ల సత్యనారాయణ వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే కాలనీలో బోరు ఏర్పాటు గురించి పంచాయతీ అధికారులను సంప్రదించ గా, "బోరు కోసం అంత ఖర్చును మొత్తం సమకూర్చలేమని" చెప్పడంతో వెంటనే ఏఎంసీ డైరెక్టర్ జట్ల సత్యనారా యణ ఈ విషయాన్ని పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేతో కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేసిన జట్ల సత్యనారాయణ చొరవతో, బీసీ కాలనీలో కొత్త బోరు ఏర్పాటుకు పూర్తి ఆర్థిక సహాయం అందిస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు భరోసా ఇచ్చారు. ఈ తక్షణ స్పందనపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మరోవైపు కొత్త బోరు ప్రారంభమయ్యే లోపు ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా తోట పెద్ద నాయుడు కుమారులు పవన్ కుమార్, వంశీ, పురుషోత్తమ్ ముందుకొచ్చారు. తమ సొంత మంచినీటి మోటార్ ద్వారా బీసీ కాలనీ వాసులకు తాగునీరు అందించాలని నిర్ణయించగా, ఏఎంసీ డైరెక్టర్ జట్ల సత్యనారాయణ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ సమక్షంలో జేసీబీ ద్వారా గోతులు తీసి, మోటార్ ద్వారా బీసీ కాలనీకి పైప్‌లైన్ వేయడం జరిగింది.

# అభినందన వెల్లువ : పోలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా యల్లపు సురేష్ నియామకం!

**పోలవరం ఆగష్టు 4(ప్రజా వీక్షణం)**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్, ఏలూరు జిల్లా అధ్యక్షులు బడేటి చంటి, పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు ఆదేశాల ప్రకారం...పోలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగా నియమితులైన యువ నాయకులు యల్లపు సురేష్ కి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు! తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కాలంగా నిస్వార్థంగా, నిబద్ధతతో పనిచేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ అభివృద్ధి కోసం మరియు కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన చేసిన విశేష సేవలను గుర్తించి అధిష్టానం ఈ కీలక పదవిని అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.యల్లపు సురేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, పార్టీ బలోపేతానికి మరింత ఉత్సాహంతో కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.



# తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బచ్చల వెంకటేశ్వరరావు నియామకం!

### అభినందనల వెల్లువ.. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టీకరణ

**పోలవరం ఆగష్టు 4(ప్రజా వీక్షణం)**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రివర్యులు నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్, ఏలూరు జిల్లా అధ్యక్షులు బడేటి చంటి,ఏలూరు పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అలాగే పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, అలాగే పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బచ్చల వెంకటేశ్వరరావు అధికారికంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ శ్రేణులు, నాయకులు మరియు అభిమానుల నుండి హృదయపూర్వక శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.అలాగే తెలుగుదేశం పార్టీ కోసం గత కొంతకాలంగా అత్యంత నిస్వార్థంగా, పూర్తి నిబద్ధతతో పనిచేస్తూ వస్తున్న బచ్చల వెంకటేశ్వరరావు... పార్టీ సిద్ధాంతాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఎస్సీ సామాజిక వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం, పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన అందించిన విశేష సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. పార్టీ అందించిన ఈ బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బచ్చల వెంకటేశ్వరరావు తెలిపారు.అంతేకాకుండా ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పార్టీ విజయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలని పార్టీ శ్రేణులు మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాయి.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు పూర్తిగా అమలు చేయాలి :

## పోలవరం లేబర్ ఆఫీసర్ సయ్యద్ సమీర్

**బుట్టాయిగూడెం, ఆగస్టు 4(ప్రజా వీక్షణం)**



ఏలూరు జిల్లాలో బుట్టాయిగూడెం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం ఇల్లూరి మస్తాన్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి పోలవరం లేబర్ ఆఫీసర్ సయ్యద్ సమీర్ గారు మరియు ఏలూరు జిల్లా బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు గారు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల ందరూ తప్పనిసరిగా 'ఈ-శ్రమ' కార్డులు మరియు లేబర్ కార్డులు చేయించుకోవాలని, సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరి ప్రభుత్వ పథకాలన్నీ పొందాలని పిలుపునిచ్చారు. అనంతర ం అర్హులైన కార్మికులకు ఈ-శ్రమ మరియు లేబర్ కార్డులను అందజేశా రు.అనంతరం భవన నిర్మాణ కార్మికుల జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, సంక్షేమ బోర్డులోని పథకాలు గతంలో మాదిరిగా యాక్సిడెంట్ గా చనిపోయి న కార్మికులకు 5 లక్షల రూపాయలు ఇచ్చేవారు కాబట్టి ఆ సహాయాన్ని కొనసాగించాలని, పనిచేస్తూ ప్రమాదా నికి గురైతే ఆసుపత్రి ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పెళ్లి కానుక, ప్రసవ కానుకలను 50 వేలకు పెంచాలని, యాక్సిడెంట్ బీమా అమలు చేయాలని మరియు 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుట్టా యిగూడెం యూనియన్ ప్రెసిడెంట్, కార్యదర్శి ఇల్లూరి మస్తాన్ రెడ్డి, గొడుగు వరప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని భవన నిర్మాణ కార్మికులందరూ సంక్షేమ బోర్డులో కార్డులు పొందాలని, ప్రతి నెలా ఒకటో తారీకు పనుల ఆఫీస్ వద్ద సమావేశం జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కప్పల నాగేశ్వరరావు, ఆకుల శ్రీను, పరకోటి ఉమ, అలుగుల శ్రీను, కూచింపూడి వెంకటేష్, నిట్ట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నవతరం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా మెడికల్ క్యాంప్ ను,కంటి శుక్లాల నిర్ధారణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

### నవతరం పార్టీ చీరాల అసెంబ్లీ కన్వీనర్ దామర్ల ప్రకాష్ బాబు

**చీరాల : ఆగష్టు 4 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం ఈపూరుపాలెంలో అపోలో స్పెక్ట్రా మరియు మంగళగిరి ఎన్ ఆర్ ఐ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నవతరం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా మెడికల్ క్యాంప్ ను మరియు ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ మంగళగిరి నేత్ర వైద్య నిపుణులు బాపట్ల జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో ఈ నెల 9వ తేదిన ( ఆదివారం )బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూరుపాలెంలోని ప్రగఢ కోటయ్య ఫంక్షన్ హాల్ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే కంటి శుక్లాల నిర్ధారణ శిబిరంను చీరాల నియోజకవర్గంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నవతరం పార్టీ చీరాల అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దామర్ల ప్రకాష్ బాబు కోరారు.






# పోలవరం ముంపు బాధితులను వెంటనే ఆదుకోండి : మాజీ ఎమ్మెల్యేలు





## పోలవరం తెల్లం బాలరాజు , కైకలూరు దూలం నాగేశ్వరావు డిమాండ్

**పోలవరం ఆగష్టు 4(ప్రజా వీక్షణం)**

పోలవరం వరద ముంపు బాధితులను సత్వరమే ఆదుకుని, ప్రతి కుటుంబా నికి నిత్యావసర సరుకులతో పాటు జీవనోపాధి భృతి కల్పించాలని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేశారు .మంగళవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆధ్వర్యం లో.. మరో మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ కలిసి పోలవరం నియోజకవర్గంలోని వరద ప్రభావిత ముంపు గ్రామాల్లో పర్యటించారు.ఈ పర్యటనలో భాగం గా వరద ముంపు ప్రాంతాల్లో తెల్లం బాలరాజు స్వయం గా తిరుగుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందికర పరిస్థి తులను పరిశీలిం చారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, బాధితుల తరపున జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక విజ్ఞప్తి చేసి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన భరోసానిచ్చా రు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజుతో పాటు వేలేరుపాడు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వేలేరుపాడు జెడ్పిటిసి జి. రామలక్ష్మి, కొయ్యల గూడెం ఎంపీపీ గంజిమాల రామారా వు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నేరుసు చిరంజీవి, వాణిజ్య విభాగం అధ్యక్షులు ప్రసాద్, మరియు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

## జీలుగుమిల్లి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం: డీసీఎం వ్యాన్ రూపంలో దూసుకొచ్చిన మృత్యువు ..

# యువకుడు దుర్మరణం!

జీలుగుమిల్లి మండలం:ఆగష్టు 4(ప్రజా వీక్షణం)



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన పూణెం శివ వెంకట సాయి అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. జరిగిన సంఘటన వివరాలు ప్రకారం జీలుగుమిల్లి మండలం పరిధిలోని దొరమామిడి సమీపంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పూణెం శివ వెంకట సాయి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. దొరమామిడి వద్ద అతివేగంగా దూసుకొచ్చిన ఒక డీసీఎం వ్యాన్ ఆయన బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ శక్తివంతమైన వాహనం ఢీకొనడంతో యువకుడు రోడ్డుపై ఎగిరిపడ్డాడు. తీవ్ర గాయాలై రక్తపు మడుగులో పడిన శివ వెంకట సాయి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.అలాగే యువకుడు ఇలా అర్ధాంతరంగా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో గోపాలపురం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు అందరినీ కలచివేస్తున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ఈ ప్రాణనష్టానికి కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## బాపట్ల జిల్లాలో జవహర్ నవోదయ,కేంద్రీయ విద్యాలయం పాఠశాలల ఏర్పాటుపై కేంద్ర విద్యాశాఖ మంత్రితో బాపట్ల ఎంపీ చర్చలు

బాపట్ల : ఆగష్టు 4 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పార్లమెంట్ పరిధిలోని విద్యార్థులకు మెరుగైన,నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీ సందర్భంగా బాపట్ల జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం మరియు కేంద్రీయ విద్యాలయంల ప్రాధాన్యతను ఎంపీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.బాపట్ల నూతన జిల్లాగా రూపుదిద్దుకున్న నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ప్రమాణాలతో కూడిన ఉచిత, నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. జిల్లాలో ఈ రెండు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ఏర్పాటుకు అవసరమైన స్థల సేకరణ మరియు ఇతర ప్రాథమిక ప్రక్రియలను త్వరలోనే పూర్తి చేసి,అనుమతులు వేగవంతం చేయాల్సిందిగా కేంద్ర మంత్రిని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి బాపట్ల జిల్లాలో జవహర్ నవోదయ,కేంద్రీయ విద్యాలయం పాఠశాలల ఏర్పాటు ప్రతిపాదనలను పరిశీలించి,తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## నాలుగు వారాల పాటు 'సురక్ష కా తిరంగా' సైబర్ అవగాహన కార్యక్రమాలు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 04 (ప్రజా వీక్షణం న్యూస్)




స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 5 నుంచి నాలుగు వారాల పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో "సురక్ష కా తిరంగా" పేరు తో సైబర్ క్రైమ్ అవగాహ న కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. పాఠ శాలలు, కళాశాలలు, ప్రభు త్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారులు, మహిళా సంఘాలు, వృద్ధులు, భారీ ప్రజా సమూహాలను లక్ష్యం గా చేసుకుని సైబర్ ప్రతిజ్ఞ, అవగాహన సమావేశాలు, ర్యాలీలు, పోస్టర్ల విడుదల, సోషల్ మీడియా ప్రచారం వంటి కార్యక్రమాలు చేపట్ట నున్నారు. ప్రజలందరూ పాల్గొని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# అమ్మవారికి పూజలు చేసిన ఎమ్మెల్యే.





దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలి కేంద్రంలో మంగళవారం బోనాల పండుగ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ ఉన్న ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. నాయకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పారు. ఎమ్మెల్యే వెంటా మున్సిపల్ చైర్పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి , వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చదనం, పర్యావరణ పరిరక్షణే ధ్యేయం..







## జంగారెడ్డిగూడెంలో ఘనంగా 'ఒక్కరోజు వంద మొక్కలు' కార్యక్రమం!

జంగారెడ్డిగూడెం ఆగష్టు 4(ప్రజా వీక్షణం)

పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ మరియు పరిశుభ్రతను పెంపొందించే లక్ష్యంతో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో శ్రీనివాసపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఒక్కరోజు వంద మొక్కలు' మెగా వృక్షోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో, 'మానవత' జంగారెడ్డిగూడెం మండలం వారి సౌజన్యంతో ఈ సత్కార్యం చేపట్టారు. ఇందులో భాగంగా హైస్కూల్ ప్రాంగణంతో పాటు, ఎదురుగా ఉన్న చెరువు రోడ్డులో మరియు ఊరచెరువు గట్టుపైన వివిధ రకాల మొక్కలను ఉత్సాహంగా నాటా రు.ఈ కార్యక్రమానికి జంగారెడ్డి గూడెం జడ్పీటీసీ సభ్యులు పోల్నాటి బాబ్జి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత వర్షాభావ పరిస్థితులకు ప్రధాన కారణం చెట్లు లేకపోవడమేనని, విచక్షణారహితంగా చెట్లను నరికివేయ డం వల్లే పర్యావరణ సమతు ల్యత దెబ్బతింటోందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మానవత సంస్థ మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కలిసి 'ఒక్కరోజు వంద మొక్కలు' నాటే గొప్ప కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని సక్రమంగా పెంచి పెద్దవి చేయాలని పేర్కొన్నారు. ప్రజలందరూ ప్రతి ఒక్కరూ విధిగా ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు తన్నీరు రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.గంగాదేవి, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏలూరు జిల్లా ట్రైనింగ్ కమిషనర్ బి. నాగేశ్వరరావు, మానవతా మూర్తి, ఎలికే తాతారావు, శ్రీను, అలాగే పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, మానవత సంస్థ సభ్యులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేతన్నలకు ఆర్థిక సహాయం పంపిణీకి సర్వం సిద్ధం:





## చీరాలలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన పరిశీలన

ఆంధ్రప్రదేశ్ ఆగష్టు 4(ప్రజా వీక్షణం )

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకమైన 'చేనేత సేవ' పథకం ద్వారా నేతన్నలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చీరాల నియోజకవర్గంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు ముద్దలూరి మాల కొండయ్య మరియు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ సంయుక్తంగా చీరాలలో పర్యటించా రు. ముఖ్యమంత్రి సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాటు ప్రాంతాలతో పాటు, వాహనాల పార్కింగ్‌కు అనువైన ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు .అలాగే ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు.

# ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

05 బుధవారం ఆగస్టు 2026

5

www.prajaveekshanam.in


# పంట కాలువలను తలపిస్తున్న టి.నరసాపురం రహదారులు ..





## తక్షణమే నిధులు మంజూరు చేయాలని అధికారులకు వినతి!

### గుంతలమయంగా మారిన బంధం చర్ల, మక్కినవారిగూడెం, గండిగూడెం దారులు.. ఆర్ అండ్ బి ఈఈని ఆశ్రయించిన సామాజిక కార్యకర్తలు

టి.నరసాపురం ఆగష్టు 4(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండలంలోని బంధం చర్ల రోడ్డు పంట కాలువను తలపిస్తూ ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో, ఆ రహదారితో పాటు మక్కినవారిగూడెం, గండిగూడెం రోడ్ల అభివృద్ధికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని టి.నరసాపురం మండలానికి చెందిన సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా రోడ్లు మరియు భవనముల శాఖ (ఆర్ అండ్ బి ) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.వి. కిషోర్ బాబును కలిసి వారు వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం లోనూ వారు ఈ సమస్యపై ఫిర్యాదు చేయడం గమనార్హం. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ... టి.నరసాపురం మండలంలోని అంబేద్కర్ సెంటర్ నుండి బంధం చర్ల వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన్నం గా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి, వర్షం పడితే నీరు నిలిచి పూర్తిగా పంట కాలువను తలపిస్తోందని, దీనివల్ల వాహనదారులే కాకుండా కాలినడకన వెళ్లే సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా గండిగూడెం, మక్కినవారిగూడెం రోడ్లు కూడా పూర్తిగా పాడైపోయాయని తెలిపారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు అలాగే ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు వారు గుర్తుచేశారు. సాంకేతిక అంచనాలు అన్నీ పూర్తయ్యాయని, నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ... క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కనీసం నిధులు వచ్చే వరకు ఈ రోడ్లకు తాత్కాలిక మరమ్మతులైనా చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్తలు ఎస్.డి. నాసర్ పాషా, పొదిల రామారావు, సాయిల శ్రీనివాస రావు, పింగులు మధు తదితరులు పాల్గొన్నారు. అధికారిక సమాచారం కోసం ప్రజలు పశ్చిమగోదావరి జిల్లా అధికారిక వెబ్‌సైట్ లేదా సంబంధిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పోర్టల్ ద్వారా వివరాలను పరిశీలించవచ్చు.

# నేటి బాలలే రేపటి పౌరులు

## సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని

బాపట్ల : ఆగష్టు 4 ( ప్రజా వీక్షణం )

మంగళవారం బాపట్ల పట్టణంలో ని శ్రీనివాస్ నగర్ కాలనీలోని ప్రైమరీ పాఠశాలలో సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేసి బాగా చదువుకోవాలని, పెద్దలను గౌరవించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మొక్కలను ఎక్కువ గా నాటాలని పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని, నేటి బాలలే రేపటి పౌరులని తెలియచేసి,బాగా క్రమశిక్షణ తో పాటు మంచి మార్కులు వచ్చిన విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ అందచేసి అందరికి పెన్స్ మరియు ఫ్రూట్స్,పెన్స్ అందచేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అవకాశం ఇచ్చినందుకు రజని అందరికి ధన్యవాదములు తెలియచేశారు.



## అమ్మవారికి పూజలు చేసిన కొండ ప్రశాంత్ రెడ్డి...

దేవరకద్ర ఆగస్టు, 4 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం బోనాల పండుగ సందర్భంగా నియోజక వర్గం బిజెపి ఇంచార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, పోచమ్మ తల్లి దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామము చల్లగాఉండాలని ఆయన కోరారు. తదుపరి ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఏపీ నిట్ 8వ స్నాతకోత్సవం





## నూతన విక్షిత్ భారత్‌ను నిర్మించేందుకు తయారీ రంగంలోని అవకాశాలపై దృష్టి పెట్టండి

### ఐ లాబ్స్ గ్రూప్ చైర్మన్ చింతలపాటి శ్రీనివాసరాజు

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 4

(ప్రజా వీక్షణం)

నూతన విక్షిత్ భారత్‌ను నిర్మించేందుకు తయారీ రంగంలోని అవకాశాలపై దృష్టి పెట్టాలని ఐ లాబ్స్ గ్రూప్ చైర్మన్ చింతలపాటి శ్రీనివాసరాజు సూచించారు. జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఎన్ఐటీ) ఆంధ్రప్రదేశ్ లో విద్యనభ్యసించిన 2022-26 బ్యాచ్ విద్యార్థులకు 8వ స్నాతకోత్సవ వేడుకలను డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్.జయరామ్ ఆధ్వర్యంలో ప్రాంగణంలోని రవీంద్ర కళా భారతి ఆడిటోరియంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఐ లాబ్స్ గ్రూప్ చైర్మన్ చింతలపాటి శ్రీనివాసరాజు మాట్లాడుతూ విద్యార్థి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంతో పాటు వారి ఉన్నతకి అవసరమైన లోకజ్ఞానాన్ని అందించేవి విద్యాలయాలేనని, ప్రతి విద్యార్థి ఎదుగుదలలో గురువుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు దేశం గర్వించేలా వినూత్న పరిశోధనలు, ఆవిష్కరణల రూపకల్పనకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకున్నా ఆయా రంగాల్లో నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని చెప్పారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త సాంకేతిక తలు ఆవిష్కృతమవుతున్నాయని, వాటిలో మెలకువలు నేర్చుకుని పట్టు సాధిస్తే ఉన్నత శిఖరాలను సులువుగా అధిరోహించవచ్చని తెలిపారు. ఏ దేశ ఆర్థిక వ్యవస్థకైనా ఆయువుపట్టు యువతరమేనని, దేశ గతిని, స్థితిని మార్చే సత్తా నవతరానికే ఉందని తెలిపారు. జీవితంలో ప్రతిక్షణం ఎంతో విలువైనదని, నిత్య అన్వేషిగా రోజు ఏదొక విషయాన్ని నేర్చుకోవటంపై విద్యార్థులు దృష్టిపెట్టాలని సూచించారు. జీవితంలో చిత్తశుద్ధి అనేది అత్యంత ముఖ్యమైనదని చెప్పారు. చదువులో రాణించాలనే తపన, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందడుగు వేస్తే విజయ శిఖరాలను సులువుగా చేరుకోవచ్చని చెప్పారు. యువత తమలోని శక్తియుక్తులను వెలికితీసి కాలానికి అనుగుణంగా తగిన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రతి విమర్శను సమర్థవంతంగా, సానుకూలంగా ఎదుర్కొని వాటిని భవిష్యత్తుకు మెట్టుగా మలుచుకోవలన్నారు. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు సరైన లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని చెప్పారు. చదువు, సేవా కార్యక్రమా లతోపాటు ఆధ్యాత్మికంగానూ ఎదగాలని తెలిపారు. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు తమవంతు భాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎన్ఐటి ఆంధ్రప్రదేశ్ లో విద్యార్థులు సంపాదించిన జ్ఞానం, నైపుణ్యాలు వారి జీవితంలో ముందడుగు వేయడానికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఐఐటీ తిరుపతి డైరెక్టర్, ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ స్నాతకోత్సవం అనేది కేవలం డిగ్రీ అందుకునే కార్యక్రమం మాత్రమే కాదని, విద్యార్థి జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది పలికే మైలురాయని తెలిపారు. ఈ డిగ్రీ వారి కృషి, క్రమశిక్షణ, జిజ్ఞాస, పట్టుదలకు నిదర్శనమని చెప్పారు. కొత్త నైపుణ్యాలను అలవరచుకోవడం, జీవితాంతం నేర్చుకునే తత్వాన్ని పెంపొందించుకోవాలని పట్టభద్రులకు సూచించారు. భారతదేశం తయారీ, అంతరిక్షం, పునరుత్పాదక ఇంధనం, అర్ధవాహకాలు, నూతన ఆవిష్కరణల రంగాల్లో ప్రపంచ నాయకత్వం దిశగా అడుగులు వేస్తోందని, ఈ ప్రయాణంలో యువ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ వ్యక్తిగత విజయాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులో వైద్య సాంకేతికత, స్థిరమైన ఇంధన పరిష్కారాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యా, పాలనకు ఉపయోగపడే డిజిటల్ సాధనాల అభివృద్ధి వంటి అంశాలపై పనిచేయా లని కోరారు. విజయవంతమైన జీవితానికి ఐదు ముఖ్య సూత్రాలను కూడా ఆయన వివరించారు. ప్రతి రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడం, అపజయాలను అధిగమించే ధైర్యాన్ని అలవరచుకోవడం, సహకార భావంతో పనిచేయడం, సమాజ సేవను జీవిత లక్ష్యంగా చేసుకోవడం ద్వారా గొప్ప విజయాలు సాధించవచ్చని తెలిపారు. భవిష్యత్తుపై సందిగ్ధత సహజమేనని, అయితే ధైర్యం, నిరంతర కృషి, విలువలతో కూడిన జీవన విధానం ప్రతి విద్యార్థిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని వివరించారు. అధ్యక్షత వహించిన ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ 2026 బ్యాచ్‌కు చెందిన బీటెక్, పీహెచ్‌డీ పట్టభద్రులకు హృదయపూర్వక అభినందనలు తెలి...

## కొవ్వూరు నియోజకవర్గ బీజేపీ మరియు బీజేవైఎం సెక్రటరీ కె. శ్రావణి గౌడ్‌కు నేడు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు!

కొవ్వూరు ఆగష్టు 4(ప్రజా వీక్షణం)




తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నియోజకవర్గంలో యువ నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కె. శ్రావణి గౌడ్ జన్మదిన వేడుకలు నేడు అత్యంత ఘనంగా జరిగాయి. భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) మరియు భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం ) సెక్రటరీగా ఆమె బాధ్యతలు నిర్వర్తిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రత్యేక రోజున ఆమెకు రాజకీయ ప్రముఖులు, పార్టీ శ్రేణులు మరియు అభిమానుల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అలాగే "సేవే మా లక్ష్యం – దేశమే మా ధ్యేయం" అనే గొప్ప ఆశయంతో ముందుకు సాగుతూ, పార్టీ కార్యకలాపాలలో ఎప్పుడూ ముందుండే శ్రావణి గౌడ్ సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి నాయకులు, కార్యకర్తలు ఆమెను నేరుగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఫోన్ కాల్స్ మరియు సోషల్ మీడియా వేదికగా కూడా అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా భగవంతుడు ఆమెకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని, భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని అందరూ హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.

## కమిషనర్ గారు ఇలా ఉంటే తాము వెళ్లేది ఎలాగా..

దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా వి క్షణం



ఇలా ఉంటే తాము వెళ్ళేది ఇంటికి ఎలాగా అని ప్రజలు అంటున్నారు. నాలుగో వార్డ్ లో వర్షానికి పూర్తిగా రోడ్డు అద్వాన్న స్థితిలో ఉన్నది. ఆ రోడ్డు కూడా ఒక పత్రిక విలేకరి ఇంటి ముందు ఇలా ఉంటే సామాన్య ప్రజల ఇంటిముందు ఎలా ఉంటుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆలోచిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ గాని చైర్ పర్సన్ గాని. వార్డు కౌన్సిలర్ గాని శ్రద్ధ తీసుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# పేర్ల అంజయ్య మాస్టారు జ్ఞాపకార్ధ కూడిక కార్యక్రమంలో పాల్గొన్న రావు సుబ్రహ్మణ్యం

చిలకలూరిపేట : ఆగష్టు 4 ( ప్రజా వీక్షణం )

ప్రత్తిపాటి గార్డెన్స్ లో పేర్ల అంజయ్య మాస్టారు జ్ఞాపకార్ధ కూడిక కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాధా,మామిడి నెహ్రు,పేర్ల ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరులో సంచలనం :..స్కూల్స్, కాలేజీల దగ్గర పొగాకు అమ్మకాలపై పోలీసుల మెరుపు దాడి!

ఏలూరు ఆగష్టు 4(ప్రజా వీక్షణం)

ఏలూరు విద్యాసంస్థల పరిసరాలను విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీసులు దూకుడు పెంచారు. ఈగల్ డిపార్ట్‌మెంట్ మరియు ఏలూరు టూ టౌన్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా, విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా చట్టాన్ని ఉల్లంఘిస్తూ పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న 3 షాపులను అధికారులు గుర్తించారు. తక్షణమే ఆయా దుకాణాలకు జరిమానాలు విధించడంతో పాటు, భవిష్యత్తులో నిబంధనలు కచ్చితంగా పాటించాలని యజమానులకు గట్టి హెచ్చరికలు, అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఈగల్ బి. ఉదయ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ.. యువతను, విద్యార్థులను పొగాకు మరియు మాదకద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా కాపాడటమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.18 సంవత్సరాల లోపు వారికి పొగాకు ఉత్పత్తులు విక్రయించినా అలాగే విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు అమ్మకాలు జరిపినా చట్టం ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీసులు హెచ్చరించారు. అంతేకాకుండా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు మరియు సురక్షితమైన క్యాంపస్‌ల నిర్మాణం కోసం ఇలాంటి కట్టుదిట్టమైన తనిఖీలు మునుముందు కూడా నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.



# ఐదేళ్ల పాలనలో పొగాకు రైతులను పట్టించుకోని జగన్ :...పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విమర్శలు

## దేవరపల్లి పర్యటనపై వైఎస్ జగన్ తీరు హాస్యాస్పదం: ఎమ్మెల్యేల మండిపాటు

దేవరపల్లి ఆగస్టు 4:(ప్రజా వీక్షణం)

తన ఐదేళ్ల పాలనలో పొగాకు రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా కల్పించలేకపోయిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కార్చేందుకు దేవరపల్లికి రావడం హాస్యాస్పదంగా ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తీవ్రంగా విమర్శించారు.దేవరపల్లిలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని మాట్లాడారు. గతేడాది ఎన్నడూ లేని విధంగా పొగాకు రైతులకు మెరుగైన ధర లభించేలా ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని ఆయన స్పష్టం చేశారు.ఈ ఏడాది పొగాకు ధరల స్థిరీకరణకు సంబంధించి ముఖ్యమంత్రి మరియు కేంద్ర మంత్రులు రంగంలోకి దిగి సంబంధిత ప్రతినిధులతో నిరంతరం చర్చిస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఉద్ఘాటించారు.ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు అన్నదాతలను గాలికి వదిలేసిన జగన్, నేడు మళ్లీ రైతుల సమస్యలపై రాజకీయం చేయడం ఆనవాయితీగా మారిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అండగా నిలుస్తోందని చెప్పారు.ప్రభుత్వం నిరంతరం రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటే, కొందరు పనిగట్టుకుని కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి రాజకీయ విమర్శలను చూస్తూ ఊరుకోబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో స్థానిక పొగాకు రైతులతో పాటు ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకట రాజు, సొంగ రోషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ హయాంలో పొగాకు రైతులకు భరోసా :..బొరగం శ్రీనివాసులు

పోలవరం నియోజకవర్గం, ఆగస్టు 4 :(ప్రజా వీక్షణం)

పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు స్పష్టం చేశారు. పోలవరం నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో రైతులు ఎక్కడా నష్టపోకుండా అన్నివిధాలా రక్షణ కల్పించామని తెలిపారు.రైతు ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి మార్కెట్ పరిస్థితులకు తగిన విధంగా విజయం సాధించామని, రైతులు నష్టపోకుండా ఉండేందుకు కిలో పొగాకుపై రూ.20 చొప్పున ధర లోటు భర్తీ అందిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేస్తూ సగటున రూ.188 కోట్ల ఆర్థిక భరోసాను రైతులకు అందుబాటులోకి తెచ్చామని, రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఏకంగా 9.4 కోట్ల కిలోల పొగాకును కొనుగోలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని తెలిపారు. బెటర్ రకానికి రూ.240, మీడియం రకానికి రూ.190, లో-గ్రేడ్‌కు రూ.110 వరకు గిట్టుబాటు ధర కల్పించి, పొగాకు మార్కెట్ పరిస్థితుల ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ పొగాకు మార్కెట్‌లో ధరలు పడిపోతున్న నేపథ్యంలో రైతుల ను కాపాడాలని, వారికి సరైన మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర వాణిజ్య శాఖకు లేఖ రాశారు. మార్కెట్‌లో పొగాకు కిలో ధర రూ.200 కంటే తక్కువ కాకుండా



చర్యలు తీసుకోవాలని, వేలం కేంద్రాల్లో "నో బిడ్", "లో బిడ్" వంటి పరిస్థితులు లేకుండా రైతులు తెచ్చిన పంటను కంపెనీలు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని సూచించారు. పొగాకు బోర్డు పర్యవేక్షణలో పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి సమన్వయంతో పనిచేస్తూ రైతుల ప్రయోజనాలను కాపాడాలని సీఎం ఆదేశించినట్లు పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, రైతు నాయకులు గద్దె అబ్బులు, తుంపటి దుర్గారావు, కుందుల శ్రీను, సి.హెచ్. సుధాకర్, తోటకూర శ్రీను, నాగబాబు, నల్లజర్ల సత్యనారాయణ, పూసులూరి సర్వారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై సమరభేరి : ఏలూరులో ఈనెల 10న 'జైల్ భరో'

ఏలూరు, ఆగస్టు 4:(ప్రజా వీక్షణం)

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 10వ తేదీన జిల్లాలో ప్రతిష్టాత్మక 'జైల్ భరో' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రకటించారు. మంగళవారం ఏలూరులోని ఉద్దరాజు రామం భవనంలో జైల్ భరో కరపత్రాలను ఆయా సంఘాల నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.ఎన్.వి.డి. ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ మాట్లాడారు.ఆగస్టు 9 క్విట్ ఇండియా దినోత్సవ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం పరిరక్షణ కోసం అలాగే కార్మిక, రైతాంగ సమస్యల పరిష్కారం కోసమే ఈ జైల్ భరో పోరాటం చేపడుతున్నట్లు నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదులకు తలొగ్గి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటోందని, ఇది భారతీయ రైతాంగానికి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ధారబోసేలా కేంద్ర విధానాలు ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు.కార్మికుల శ్రమను దోచుకునేలా నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కుల ను కాలరాశారని మండిపడ్డారు. రైతులు డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయడంలో కేంద్రం



విఫలమైందని, కౌలు రైతులకు రక్షణ కరవైందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ఆసరా అయిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్నారని ధ్వజమెత్తారు. నిత్యం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ మరియు నిత్యావసర సరుకుల ధరలతో సామాన్యుల జీవితాలు అస్తవ్యస్తంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఈనెల 10వ తేదీన తలపెట్టిన 'జైల్ భరో' కార్యక్రమాన్ని కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు జి. రాజు, నారపల్లి రమణారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహంకాళి రావుతో పాటు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ప్రతీక: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, ఆగస్టు 4 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో గత పాలకుల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్లేలా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విస్తృతంగా పర్యటిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆమె ప్రజల్లోకి వెళుతున్నారు.ఇందులో భాగంగా మంగళవారం నందిగామ పట్టణం 17వ వార్డులో కూటమి నేతలతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రా లను అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమం, నియోజక వర్గ అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు .గత పాలకుల హయాంలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని పేర్కొంటూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సమస్యను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి, ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్న తీరును ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలకు తెలిపారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి



చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కూటమి నేతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో నందిగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

# బోనాలకు బయలుదేరిన మహిళలు.. చిన్నారులు..

దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా వీక్షణం



మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారము మహిళలు బోనాలకు బయలుదేరి వెళ్లారు. బోనాల పండుగ సందర్భంగా మహిళలు కొత్తబట్టలు ధరించి బోనపు కుండలను అలంకరణ చేసి అటు చిన్నారులు ఇటు మహిళలు తలపై పెట్టుకుని పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ మహిళలు ఆలయం చుట్టూ ఐదు ప్రదర్శనలు చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరము మొక్కలు తీర్చుకున్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
05 బుధవారం ఆగస్టు 2026
7
www.prajaveekshanam.in

# అమ్మ తల్లి మమ్ములను దీవించు అమ్మ..







## బోనాల పండగ..

### ఘనంగా ఆషాడ మాసం బోనాల పండుగ జరుపుకుంటున్న గ్రామస్తులు,

దేవరకద్ర ఆగస్టు 4 ప్రజా వీక్షణం

అమ్మ తల్లి దీవించు అమ్మ అంటూ ప్రజలు మున్సిపాలిటీ కేంద్రంతో లో మంగళవారం ప్రజలు ఘనంగా బోనాల పండగ నిర్వహించారు. మహిళలు బోనం కుండాలను రంగురంగులతో అలంకరణ చేసి తలపై పెట్టుకొని వివిధ గుండా ఊరేగింపుగా వచ్చి పోచమ్మ దేవాలయం చుట్టూ ప్రదర్శనలు చేశారు. ఆషాడ మాసం పురస్కరిం చుకొని బోనాల పండుగ సందర్భంగా గ్రామం నలువైపుల కొలువై ఉన్న గ్రామదేవతలకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు, చేసి బలి ప్రధానం చేపట్టారు ..గ్రామదేవతలైన పెద్దపోచ మ్మ, పెద్దమ్మ తల్లి అమ్మవారు పోచమ్మ ఇలా అందరూ గ్రామ దేవతలకు బోనాల పండుగ సందర్భంగా బోనాలు సమర్పించి, నైవేద్యం, కోళ్ళు బలి ప్రధానం చేయడం ద్వార గ్రామంలో పాడిపంటలు బాగా పండాలని అంటువ్యాధులు ప్రబలకుండా, అరాచకాలు జరగకుండా చూడాలని ప్రార్థిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ కమిటీ పెద్దలు కుల సంఘాల పెద్దల ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంటువ్యాధుల నుండి కాపాడాలని , వర్షాలు కురిసి పాడి పంటలు పండాలని పూజలు నిర్వహించారు. వివిధ కుల సంఘాల పెద్ద మనుషుల ప్రజలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హరిజనవాడ, రైల్వే స్టేషన్ బోనాల వద్ద పోతురాజు విన్యాసాలు పాల్గొని ఎంతో ఆకట్టుకున్నాయి. అలాగే మండల పరిధిలోని మినీ గోని పల్లె, చిన్న రాజమూ రు, జీనుగు రాల, బసవయ్య పల్లి, తదితర గ్రామాల్లో ప్రజలు బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ఉండేందుకు స్థానిక ఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో నాయ కులు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

# ఎస్సై జయబాబు ఆధ్వర్యంలో మరో ఘనత :

## తెలుగుదేశం పార్టీ నేత బచ్చల వెంకటేశ్వరరావుకి అభినందనల వెల్లువ

టీ.నర్సాపురం ఆగష్టు 4(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా, టీ. నర్సాపురం మండలం స్థానిక పోలీసు శాఖ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద దళిత, ఎస్టీ, బీసీ సంఘాల సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకునికి అభినందనల వెల్లువ కురిసింది. ఈ ఆత్మీయ సత్కార కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.టీ.నర్సాపురం మండల స్టేషన్ ఎస్సై ఎం. జయబాబు ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా విచ్చేసి నూతన నాయకుడికి ఆదర్శవంతమైన సలహాలు అందించారు. ఐక్యతతో ముందడుగు వేస్తూ, అన్ని వర్గాల ప్రజలను, దళిత సంఘాలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బచ్చల వెంకటేశ్వరరావును ఎస్సై ఎం. జయబాబు శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు మరియు నాయకులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రజాక్షేత్రంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ వేదికగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రముఖులు నారపాము దుర్గారావు, నార్లపాటి దుర్గారావు, పింగుల మధు, కోపూరి మధు, బొక్కా శ్రీను, గంధం రామకృష్ణ, కంకిపాటి బాబి, చిన్నం భీమయ్య, రాయల పేరయ్య, నందిపాము వెంకటేశ్వరరావు, పల్లెపాము ప్రసాదు, వేల్పుల వెంకటేశ్వరరావు, సాయిల కృష్ణ, కురసం రామచంద్రరావు, పొదిల దుర్గారావు, ఎస్.డి. నాసర్ పాషా తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



# స్మశాన వాటికల్లో వీధి దీపాల ఏర్పాటు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 04 (ప్రజా వీక్షణం న్యూస్)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని నాయి బ్రాహ్మణ మున్నూరు కాపు, వారాల సంఘం స్మశాన వాటికల్లో స్థానికుల సౌకర్యార్థం వీధి దీపాలను ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమాన్ని 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో చేపట్టారు. వీధి దీపాల ఏర్పాటు వల్ల రాత్రి వేళల్లో స్మశాన వాటి కలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తగ్గనున్నాయ ని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సంఘా ల ప్రతినిధులు, సభ్యులు కనపర్తి కిరణ్‌కు కృతజ్ఞత లు తెలియజేస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక వస తుల కల్పనలో ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉప యోగకరమని అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జన్ను రవీందర్, బాల్సుకురి శ్రీని వాస్, తాళ్ల మధు, ఎస్.టి. సుధాకర్, వీరస్వామి, శ్రీనివాస్, దాది మధు, ఉప్పల రవీందర్ తది తరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం పోలీసుల చొరవ :..

## పోగొట్టుకున్న ల్యాప్‌టాప్ బ్యాగ్ బాధితునికి అందజేత!

### నిజాయితీ చాటుకున్న వ్యక్తికి ఎస్ఐ ఎన్ . వీర ప్రసాద్ అభినందనలు

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం నివాసి, నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీలో సివిల్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న పోతల కృష్ణ ప్రసాద్ 19-07-2026 తేదీన విజయవాడ నుండి జంగారెడ్డిగూడెం వచ్చిన అనంతరం, ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సు లో ఉంచిన తన ల్యాప్‌టాప్ మరియు దుస్తులతో కూడిన బ్యాగ్ కనిపించకపోవడంతో అక్కడ ఉన్న ప్రయాణికులను విచారించారు. ఆ బ్యాగ్ ఆచూకీ కోసం వెంటనే జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో అధికారులకు మరియు పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించారు.అదే బస్సులో ప్రయాణించిన టీ. నర్సాపురం మండలం, వల్లంపట్ల గ్రామానికి చెందిన మట్టా రామకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి బొర్రంపాలెం అడ్డరోడ్డు వద్ద బస్సు దిగిన అనంతరం స్వగ్రామానికి చేరుకుని తన లగేజీని పరిశీలించగా, ల్యాప్‌టాప్ మరియు దుస్తులతో కూడిన ఒక బ్యాగ్ పొరపాటున తన లగేజీతో కలిసి వచ్చినట్లు గుర్తించారు. సదరు బ్యాగ్ తనది కాదని తెలుసుకున్న మట్టా రామకృష్ణ, ఆ బ్యాగ్ అసలు యజమానిని గుర్తించి అప్పగించాలనే ఉద్దేశంతో సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం ప్రచారం చేశారు. ఆ సమాచారం బాధితునికి నేరుగా చేరకపోయినప్పటికీ, డీసీఆర్‌బీలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పి. శ్రీనివాస్ మరియు జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వి. రామాంజనేయులు చొరవ తీసుకుని విచారణ జరిపి బాధితుడు పోతల కృష్ణ ప్రసాద్‌ను గుర్తించారు. నేడు జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్ . వీర ప్రసాద్ సమక్షంలో, మట్టా రామకృష్ణ చేతుల మీదుగా ల్యాప్‌టాప్ మరియు దుస్తులతో కూడిన బ్యాగ్‌ను బాధితుడు పోతల కృష్ణ ప్రసాద్‌కు అప్పగించారు.ఈ సందర్భంగా, పొరపాటున తన వద్దకు వచ్చిన



విలువైన వస్తువులను ఎలాంటి స్వార్థం లేకుండా అసలు యజమానికి అప్పగించాలనే నిజాయితీతో వ్యవహరించిన మట్టా రామకృష్ణను జంగారెడ్డిగూడెం ఎస్ఐ ఎన్.వీర ప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు ఇటువంటి నిజాయితీని ఆదర్శంగా తీసుకుని, పోగొట్టుకున్న వస్తువులను సంబంధిత యజమానులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు అప్పగించాలని జంగారెడ్డి గూడెం ఎస్ఐ ఎన్.వీర ప్రసాద్ సూచించారు.



# భూసేకరణ వేగవంతం చేయాలి

## ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 04 (ప్రజా వీక్షణం న్యూస్)

గౌరవెల్లి ప్రాజెక్ట్ పరిధిలోని భీమ దేవరపల్లి, వేలేరు, ధర్మసాగర్ మండలాల్లో భూసేకరణ ప్రక్రియను వేగ వంతం చేయాలని హన్మ కొండ జిల్లా ఇన్‌చార్జి కలె క్టర్ ఎన్. రవి అధికారుల ను ఆదేశించారు. కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సర్వే పనుల ను త్వరగా పూర్తి చేయడం తో పాటు, వేలేరు మండలంలోని రెండు గ్రామాల సబ్‌డివిజన్ రికార్డులను వారం రోజుల్లో పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. ఇప్పటికే సర్వే పూర్తయిన భూముల కు సంబంధించిన అవార్డు ఎంక్వైరీని 10 రోజుల్లో పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు.



# పొగాకు రైతులకు వడ్డీ లేని రుణం అందజేతపై హర్షం: టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయికృష్ణ

జీలుగుమిల్లి ఆగష్టు 4(ప్రజా వీక్షణం)

లైసెన్స్ ఉన్న పొగాకు రైతులందరికీ ప్రభుత్వం 50 వేల రూపాయలు వడ్డీ లేని రుణం అందించడంతో పాటు, కేజీ పొగాకుకు పది రూపాయలు అందజేస్తున్నట్లు ప్రకటించడంపై తెలుగు దేశం పార్టీ (టిడిపి) జీలుగుమిల్లి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయికృష్ణ హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి కష్టాలను తీర్చేందుకు పకడ్బందీ ప్రణాళికలు రూపొందించారని పేర్కొన్నారు. ప్రస్తుతం పొగాకు రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. లైసెన్స్ కలిగిన ప్రతి పొగాకు రైతుకు వడ్డీ లేని రుణం కింద 50 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని, అలాగే అర్హులైన ప్రతి రైతుకు కేజీ పొగాకుపై పది రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటారని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతాంగానికి ఎంతో మేలు చేస్తుందని సాయికృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు.రైతులు ఎవరూ నిరాశ చెందవద్దని, కూటమి ప్రభుత్వం అన్నివేళలా రైతులకు వెన్నంటి ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా కల్పించారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ రుణంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొంటూ, కలబొల్లి మాటలు చెప్పే వారి మాటలను నమ్మవద్దని, కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతులక్ష్యంగానే పనిచేస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు.



ప్రజావీక్షణం

దినపత్రిక


# జిల్లా గెజిట్‌లో ప్రకటించిన కనీస వేతనాలను వెంటనే అమలు చేయాలి...లేకుంటే ఆందోళనలు తప్పవు....

## వెలిశాల కృష్ణమాచారి - సిఐటియు జిల్లా సంయుక్త కార్యదర్శి...

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 04 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని గిరిజన ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సంయుక్త కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హారిత ఆమోదంతో నోడల్ అధికారి ఉ సహాయ కార్మిక అధికారి ద్వారా ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్, డైలీ వేజ్, ఔట్సోర్సింగ్, పార్ట్ టైమ్, కాంటింజెంట్ కార్మికులకు 2025--26 మరియు 2026--27 సంవత్సరాలకు సవరించిన కనీస వేతనాలను అమలు చేయాలని అధికారిక ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, గిరిజన సంక్షేమ శాఖలో ఆ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ కార్మికులను తీవ్రంగా దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా గెజిట్‌లో స్పష్టంగా హెల్పర్లు, కమాటీలు, వాచ్‌మెన్లు తదితర డైలీ వేజ్, ఔట్సోర్సింగ్, పార్ట్‌టైమ్, కాంటింజెంట్ కార్మికులకు రోజుకు మున్సిపల్ ప్రాంతంలో ?605, మున్సిపాలిటీ కాని ప్రాంతంలో ?550, ఏజెన్సీ ప్రాంతంలో ?743 కనీస వేతనం చెల్లించాలని పేర్కొన్నప్పటికీ, ఇప్పటికీ చాలా మంది కార్మికులకు ఆ వేతనాలు అమలు చేయకపోవడం చట్టవిరుద్ధమని అన్నారు. జిల్లా గెజిట్‌లో ప్రచురించిన తేదీ నుంచే ఈ సవరించిన కనీస వేతనాలు అమల్లోకి వచ్చాయని, రోజుకు 8 గంటల పనికి ఇవి తప్పనిసరిగా వర్తిస్తాయని, వారాంతపు సెలవు రోజున పని చేయిస్తే పూర్తి వేతనం చెల్లించాల్సిందేనని, ఇప్పటికే అధిక వేతనం




పొందుతున్న వారికి అదే కొనసాగించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు.ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పేద కార్మికులు తమ చట్టబద్ధమైన హక్కులను కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు రావాల్సిన కనీస వేతనాలను నిలిపివేయడం కార్మిక చట్టాల ఉల్లంఘన మాత్రమే కాకుండా, శ్రమ దోపిడీకి నిదర్శనం అని అన్నారు. అందువల్ల గిరిజన సంక్షేమ శాఖ అధికారులు వెంటనే స్పందించి జిల్లా గెజిట్‌లో ప్రకటించిన సవరించిన కనీస వేతనాలను అమలు చేయాలని, బకాయి ఉన్న పెరిగిన వేతనాలను ఒకేసారి చెల్లించాలని, ఇకపై ప్రతి నెలా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు, నిరసనలు చేపట్టడంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీ వేజ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కె సంతోష్ అజ్జు మహేష్ నాగమ్మ అన్నుబాయి పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిన ఇల్లు...ఆదుకోవా ప్రభుత్వమా.. అని కన్నీటి విన్నపం.వికలాంగుడి ధీనగాథ.

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 04 (ప్రజా వీక్షణం న్యూస్)



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలో తల్లి తండ్రి లేని అనాథ. పైగా నడవలేని వికలాంగుడు. అండగా నిలిచే దిక్కు లేక తనకున్న చిన్న ఇంట్లోనే జీవనం సాగిస్తున్నాడు. కానీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ గూడు కూడా కుప్పకూలిపోయింది. ఇప్పుడు తలదాచుకునే చోటు లేక అల్లాడుతున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. కెరమెరి మండలం తుమ్మగూడ గ్రామానికి చెందిన ధారావత్ తిరుపతి నడవలేని స్థితిలో ఉన్న వికలాంగుడు. కొన్నేళ్ల క్రితం తల్లిదండ్రులు మృతి చెందగా అనాధగా మిగిలిన అతడికి ఆసరా అంటూ ఎవరూ లేరు. ఉన్న ఒకే ఒక పెంకుటిల్లు కూడా వర్షాలకు పూర్తిగా నేలకూలింది. ప్రస్తుతం బంధువుల ఇంట్లో జీవనం గడుపుతున్నాడు.అయ్యా నాకు ఎవరూ లేరు. నేను నడవలేను. వర్షానికి ఇల్లు కూలిపోయింది. దయచేసి నన్ను ఆదుకోండి" అంటూ చేతులు జోడించి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.తనకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తనకు ఒక ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరుతున్నాడు.ఈ దీన స్థితిని చూసిన స్థానికులు కూడా స్పందించి, సంబంధిత అధికారులు వెంటనే సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వికలాంగులకు, అనాధలకు ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నా, అర్హులకు సకాలంలో అందితేనే వాటికి సార్థకత. ఈ యువకుడి కన్నీటి విన్నపానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి చేయూతనిస్తుందని ఆశిద్దాం.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహణకు సన్నాహాలు....

## జిల్లా కలెక్టర్ కె. హరిత అధ్యక్షతన సమీక్ష సమావేశం...

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి : ఆగస్టు 04 (ప్రజావీ క్షణం న్యూస్ )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 9న జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించేందుకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె. హరిత అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆదివాసీ సమాజం యొక్క గొప్ప చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానం, హక్కులు మరియు వారి ప్రత్యేకతను భావి తరాలకు చాటిచెప్పేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా ఆదివాసీల ఆత్మగౌరవం, ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తర సందర్భమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివాసీ యువత, మహిళలు, విద్యార్థులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ మాట్లాడుతూ దినోత్సవ నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ర్యాలీలు, సాంస్కృతిక



ప్రదర్శనలు, సాంప్రదాయ నృత్యాలు, ఆదివాసీ కళారూపాల ప్రదర్శనలు, యువజన కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు వివరించారు.జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాలు సమిష్టిగా పాల్గొని ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో స్థానిక శాసన సభ్యురాలు కోవా లక్ష్మి, ఆదివాసీ తొమ్మిది తెగల పెద్దలు, రాజ్ గోండ్ సేవా సమితి జాతీయ అధ్యక్షులు సిడాం అర్జు మాస్టర్, ఆసిఫాబాద్ మండల సార్ మేడి జ్ఞానేశ్వర్, ప్రధాన్ పురోహిత్ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు పెందూర్ సుధాకర్, వెంకటేష్, పీఎంఆర్సీ ఏసీఏఎంఓ పూర్కా ఉద్దవ్, జీసీడీఓ కొట్నాక్ శకుంతల, జిల్లా క్రీడల అధికారి మాడావి శేఖు, వివిధ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సురక్ష కా తిరంగా పోస్టర్ ఆవిష్కరణ

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 04 (ప్రజా వీక్షణం న్యూస్)

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ "సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతం త్ర తెలంగాణ" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆగస్టు నెల పొడవునా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తా మని తెలిపారు. స్టాక్, బిజి నెస్ ఇన్వెస్ట్మెంట్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల ని, సైబర్ మోసాలకుగురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజల కు సూచించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎస్ఐ చరణ్ పాల్గొన్నారు.




# సమయస్ఫూర్తితో ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన మడికొండ పోలీసులు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 04 (ప్రజా వీక్షణం న్యూస్)

మడికొండ పోలీసుల అప్ర మత్తత, సమయస్ఫూర్తితో ఆత్మహత్యకు యత్నించిన ఓ వ్యక్తి ప్రాణాలు దక్కాయి వివరాల్లోకి వెళ్తే.. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్మవారిపేట ఎక్స్ రోడ్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో కరీమాబాద్‌కు చెందిన మెరుగు పవన్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన పెట్రోకార్ సిబ్బంది సంపత్, గోవర్ధన్ వెంటనే అప్రమత్త మై మంటలను ఆర్పి, ఉన్నతాధికారులకు సమా చారం అందించారు. సమాచారం అందుకున్న



వెంటనే ఇన్‌స్పెక్టర్ పుల్యా ల కిషన్, ఎస్ఐ రాజబా బు, ఏఎస్ఐ మహిపాల్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని



క్షతగాత్రుడిని 108 అంబులెన్స్‌లో వరంగ ల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. పోలీసులు చూపిన సమ యస్ఫూర్తి,



వేగవంతమైన స్పందన వల్ల ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడగలిగారని స్థానికులు ప్రశంసించారు.

# హసన్ పర్తి 66వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ సన్నాహక సమావేశం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 04 (ప్రజా వీక్షణం న్యూస్)

గ్రేటర్ వరంగల్ హసన్‌పర్తి 66వ డివిజన్ కాంగ్రెస్ కమి టీ ఏర్పాటు నేపథ్యంలో సన్నాహక సమావేశాన్ని డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్ ఆధ్వర్యం లో విజయ గార్డెన్ లో నిర్వహించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కాంగ్రె స్ కమిటీ (డీసీసీ) అధ్యక్షు డు వెంకట్రాం రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, ఎస్సీ, బీసీ, మైనారిటీ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన డివిజన్ కమిటీ ఏర్పాటు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అలాగే డివిజ న్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు, కార్యకర్తల ద్వారా తెలుసు కుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయిం చారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్ మాట్లాడు తూ, ప్రజలకు చేరువగా ఉండే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, రాను న్న రోజుల్లో ప్రతి వర్గానికి సముచిత స్థానం కల్పిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.






# రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తిరుమలదేవిపేటలో ఘనంగా "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం!

తిరుమలదేవీపేట ఆగష్టు 4(ప్రజా వీక్షణం)

రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ఆదేశాలు మరియు నేతృత్వంలో, ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ పరిధిలోని తిరుమలదేవీపేటలో 69, 70వ బూత్‌లలో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం అత్యంత వైభవంగా మరియు ఉత్సాహంగా సాగింది.ఈ ప్రత్యేక కార్యక్రమంలో తోట లక్ష్మీనారాయణ మార్గదర్శకత్వంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్థానిక సమస్యలపై ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల కాలంలో అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సేవలన్నింటినీ అర్హులైన ప్రతి ఇంటికీ చేరవేయాలనే లక్ష్యంతో తాము అడుగులు వేస్తున్నామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.




Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# శ్రీ లిలక్ష్మీ తిరుపతమ్మ ఆలయ చైర్మన్‌గా చుంచు రమేష్ బాబు నియామకం!

### ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో ఉత్సాహం.. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**పెనుగంచిప్రోలు, ఆగస్టు 4 (ప్రజా వీక్షణం):**



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండల కేంద్రం లో కొలువైన ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చుంచు రమేష్ బాబు నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా జీఓ జారీ చేసింది. ఈ సందర్భంగా చుంచు రమేష్ బాబు మాట్లాడుతూ.. తనను ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమించడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ ఽ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జగ్గయ్యపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిటిబ్యూరో సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), పెనుగంచిప్రోలు మండల టీడీపీ నాయకులు చింతల సీతారామయ్య ఇతర పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు నమస్కారాలు తెలియజేశారు. ఈ నియామకంపై స్థానిక శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఆదివాసీలపై, పోడు సాగుదారులపై ఫారెస్ట్ దాడులు ఆపాలి....కోట శ్రీనివాస్ జిల్లా పాధ్యక్షులు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ.

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 04 (ప్రజా వీక్షణం న్యూస్)**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో మంచిర్యాల జిల్లా ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలో చేపలు పట్టడానికి వెళ్లిన ఆదివాసీలపై దాడి చేసిన అటవీ శాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్టు చేయాలి. కోట శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘంజిల్లా కమిటీ తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల పైన , పోడు సాగుదారుల పైన అటవీ శాఖ అధికారుల దాడులను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం కుమురం భీం జిల్లా కమిటీ ఖండిస్తుంది. నిన్న మంచి ర్యాల జిల్లాలో చేపలు పట్టడానికి వెళ్లిన ఆదివాసి యువకులను ఇష్టం వచ్చిన రీతిలో కొట్టడం చాలా దారుణమని, అధికారుల్ని సస్పెండ్ చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అరెస్టు చేసి జైలుకు పంపాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందిలి అదేవిధంగా అటవీ అధికారులు రీసర్వే ల పేరుతో పోడు సాగుదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, హక్కు పత్రాలు లేవు అనే పేరుతో పోడు భూములను లాక్కుంటున్నారని,ఈ ప్రభుత్వాలు హక్కు పత్రాలు ఇస్తానంటే ఆదివాసీలు పేదలు ఏమైనా వద్దన్నారని ప్రశ్నించారు. తాత ముత్తాతల కాలం నుండి సాగు చేస్తున్న భూములను సైతం లాక్కోవడం సరికాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడవులను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే ఈ భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. అడవులను కాపాడుతుంది ఆదివాసీలే తప్ప మీ ప్రభుత్వాలు, అటవీశాఖ కాదని గమనంలో ఉంచుకోవాలని సూచించారు. అటవీ శాఖ అధికారులు అతిగా చేసి ప్రజలు తిరగబడే విధంగా చేసుకోవద్దని అన్నారు. అభినందనలతో.. కోట శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం( టి ఎ జి యస్) కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ.

# అధికార పార్టీలో ఉంటూ ప్రభుత్వంపై పోరాటం ఎందుకు?

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 04 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో నిన్న ఎస్పిఎం కార్మికుల పక్షాన పోరాటం, నేడు పోడు రైతుల సమస్యలు పరిష్కరించాలి అంటున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అదిత,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది,అధికార పార్టీకి చెందిన జాతీయ కార్యదర్శి అదిత సిర్పూర్ నియోజకవర్గం లో ఏ ఉద్దేశంతో ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్నది, అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.? రాష్ట్రంలో వాళ్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. ఆమె తలచుకుంటే జాతీయ కార్యదర్శిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో లేదా సోనియా గాంధీతో లేదా రాహుల్ గాంధీతో లేదా ప్రియాంక వదేరా తో చర్చించి తెలంగాణలో ముఖ్యంగా సిర్పూర్ నియోజకవర్గం లో సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికుల సమస్యలపై పోడు రైతుల పోరాటాలపై అధిష్టానంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక్క ఫోన్ కాల్ చేపిస్తే పనులు ఎందుకు కావు?ఈ సమస్యలకు పరిష్కారాలు ఎందుకు దొరకవు? కానీ ఈమె ఈ మధ్యలో కొత్తగా వలస వచ్చి సిర్పూర్ నియోజకవర్గం ప్రజలు అమాయకులు కొత్త కొత్త వాళ్లను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటారు కావచ్చు అని ఆశపడుతుందేమో? అందుకే ఇక్కడికి వలస వచ్చి ప్రజల పక్షాన అధికార పార్టీలో ఉంటూ పోరాటాలు చేయడం విడ్డూరంగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు?






# చంద్రుడిపై కాలు మోపిన మొట్టమొదటి మానవుడు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

## -నేడు ఆయన జయంతి




చంద్రుడిపై కాలు మోపిన మొదటి మానవుడు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ ఇతను ఒక పూర్వపు వ్యోమగామి, పరీక్షా చోదకుడు (పైలట్), విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్, యుఎస్. నావికదళ చోదకుడు (అవియేటర్). ఇతడి మొదటి అంతరిక్ష నౌక జెమినీ 8 1966లో ప్రయోగించినప్పుడు, దీనికి ఇతను మొదటి కమాండ్ పైలట్. ఈ కార్యక్రమంలో, మొదటి మానవ సహిత అంతరిక్ష నౌక లో తోటి పైలట్ డేవిడ్ స్కాట్తో ప్రయాణించాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ యొక్క రెండవ, ఆఖరి దఫా అంతరిక్ష ప్రయాణం అపోలో 11 చంద్రుడిపై యాత్ర మిషన్ కొరకు జూలై 20 1969 న ప్రయోగించబడింది. ఈ మిషన్ లో ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్జ్ ఆల్డ్రిన్ చంద్రుడిపై కాలుమోపి రెండున్నర గంటల సమయం సంచరించారు. ఆ సమయంలో మైకేల్ కాలిన్స్ కమాండ్ మాడ్యూల్ నందే ఉండి కక్ష్యలో పరిభ్రమించసాగాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ కు అంతరిక్షయాత్రల గౌరవ పతాకం ప్రసాదింపబడింది... ఆర్మ్‌స్ట్రాంగ్ ఒహియోలోని వాపకోనెటాలో ఆగస్టు 5, 1930న పుట్టి పెరిగాడు . పర్ద్యూ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేట్ , అతను ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చదివాడు; అతని కళాశాల ట్యూషన్ కోసం యుఎస్ నావికాదళం హోలోవే ప్లాన్ కింద చెల్లించింది . అతను 1949లో మిడ్‌షిప్‌మ్యాన్ అయ్యాడు మరియు మరుసటి సంవత్సరం నౌకాదళ ఏవియేటర్ అయ్యాడు. అతను కొరియన్ యుద్ధంలో చర్యను చూశాడు , విమాన వాహక నౌక యుఎస్ఎస్ ఎసెక్స్ నుండి గ్రుమ్మన్ ఎఫ్9ఎఫ్ పాంథర్‌ను ఎగురవేసాడు . . సెప్టెంబరు 1951లో, తక్కువ బాంబింగ్ రన్ చేస్తున్నప్పుడు, ఆర్మ్‌స్ట్రాంగ్ యొక్క విమానం ఒక లోయకు అడ్డంగా ఉన్న యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ కేబుల్‌తో ఢీకొనడంతో దెబ్బతింది, ఇది ఒక రెక్కలో ఎక్కువ భాగాన్ని కత్తిరించింది. ఆర్మ్‌స్ట్రాంగ్ బలవంతంగా బెయిల్‌ను పొందవలసి వచ్చింది. యుద్ధం తరువాత, అతను పర్డ్యూలో తన బ్యాచిలర్ డిగ్రీని పూర్తి చేసాడు మరియు కాలిఫోర్నియాలోని ఎడ్వర్డ్స్ ఎయిర్ ఫోర్స్ బేస్ వద్ద నేషనల్ అడ్వైజరీ కమిటీ ఫర్ ఏరోనాటిక్స్ (నాసా) హై-స్పీడ్ ఫ్లైట్ స్టేషన్‌లో టెస్ట్ పైలట్ అయ్యాడు. అతను సెంచరీ సిరీస్ యుద్ధ విమానాలపై ప్రాజెక్ట్ పైలట్ మరియు ఉత్తర అమెరికా యెక్స్-15 ని ఏడుసార్లు నడిపాడు. అతను యుఎస్ ఎయిర్ ఫోర్స్ యొక్క మ్యాన్ ఇన్ స్పేస్ సూనెస్ట్ మరియు యెక్స్-20 డైనా-సోర్‌లో కూడా పాల్గొన్నాడు. మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమాలు.ఆర్మ్‌స్ట్రాంగ్ నాసా ఆస్ట్రోనాట్ కార్ప్స్‌లో రెండవ సమూహంలో చేరాడు , ఇది 1962లో ఎంపిక చేయబడింది. అతను మార్చి 1966లో జెమిని 8 యొక్క కమాండ్ పైలట్‌గా తన మొదటి అంతరిక్ష ప్రయాణాన్ని చేసాడు, అంతరిక్షంలో ప్రయాణించిన నాసా యొక్క మొట్టమొదటి పౌర వ్యోమగామిగా నిలిచాడు. పైలట్ డేవిడ్ స్కాట్‌తో ఈ మిషన్ సమయంలో , అతను రెండు అంతరిక్ష నౌకలను మొదటి డాకింగ్ చేశాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ తన రీ-ఎంట్రీ కంట్రోల్ ఫ్యూయెల్‌లో కొంత భాగాన్ని ఇరుక్కుపోయిన థ్రస్టర్ వల్ల ఏర్పడే ప్రమాదకరమైన రోల్‌ను స్థిరీకరించడానికి ఉపయోగించిన తర్వాత మిషన్ రద్దు చేయబడింది. అపోలో 11 యొక్క కమాండర్‌గా ఆర్మ్‌స్ట్రాంగ్ యొక్క రెండవ మరియు చివరి అంతరిక్షయానం కోసం శిక్షణ సమయంలో , అతను లూనార్ ల్యాండింగ్ రీసెర్చ్ వెహికల్ నుండి బయటకు వెళ్లవలసి వచ్చింది.క్రాష్‌కి క్షణాల ముందు. జూలై 20, 1969న, ఆర్మ్‌స్ట్రాంగ్ మరియు అపోలో 11 లూనార్ మాడ్యూల్ పైలట్ బజ్ ఆల్డ్రిన్ చంద్రునిపై ల్యాండ్ చేసిన మొదటి వ్యక్తులు అయ్యారు , జులై 20, 1969న మానవ జాతి చరిత్రలో ఓ అద్భుతం ఆవిష్కృతమైంది. అప్పటివరకు భూగోళానికే పరిమితమైన మనిషి తన ప్రస్థానాన్ని మరో ప్రపంచంలో ప్రారంభించాడు. తొలిసారిగా చందమామను అందుకున్నాడు. లక్షల మంది శ్రమ, కోట్లాది మంది ఆశలు, ఆకాంక్షలు నెరవేరిన శుభదినం. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు చెందిన అపోలో-11 వ్యోమనౌక ద్వారా వ్యోమగాములు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, మైకెల్ కొల్లిన్స్, ఎడ్విన్ ఇ అల్డ్రిన్‌ను చంద్రుడిపైకి పంపింది. వీరిలో నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ మొదటిగా చంద్రుడిపై కాలు మోపి రికార్డులకు ఎక్కాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ అడుగుపెట్టిన 20 నిమిషాల తర్వాత.. అల్డ్రిన్ చంద్రుడిపై కాలు మోపాడు. వాళ్లు దాదాపు 21 గంటలు చంద్ర మండలంపై గడిపారు.ఇక, చంద్రుడిపై ఏముందో తెలుసుకోడానికి తొలిసారిగా ప్రయోగాలు చేసిన దేశం.. రష్యా. సోవియట్ 1957లో తొలి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్‌ను ప్రయోగించింది. 1959లో లూనా-2 ద్వారా చంద్రుడిపై తొలిసారి ఉపగ్రహాన్ని పంపింది. ఇది విజయవంతం కావడంతో 1961 ఏప్రిల్ 21న ఇద్దరు వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపి చరిత్ర సృష్టించింది. దీనిని స్ఫూర్తిగా తీసుకున్న అమెరికా నేరుగా వ్యోమగాములను పంపాలనే సాహోసేత నిర్ణయం తీసుకుంది. చంద్రుడిపైకి మానవ సహిత యాత్ర కోసం నాసా అపోలో మిషన్ చేపట్టింది. దీనికోసం దాదాపు 2,500 కోట్ల డాలర్లు ఖర్చుచేయగా, దాదాపు 4 లక్షల మంది నిపుణులు పనిచేశారు.1969 జులై 16న జాన్ ఎఫ్ కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి శాటర్న్-5 అనే రాకెట్ ద్వారా అపోలో-11 వ్యోమనౌక అంతరిక్షంలోకి పంపారు. 110 గంటల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జులై 20న అపోలో-11 చంద్రుడిపై దిగింది. వ్యోమగాములు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, మైకేల్ కొలిన్స్ లూనార్ మాడ్యూల్‌లో చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టారు. మరో వ్యోమగామి బజ్ ఆల్డ్రిన్ కమాండ్ మాడ్యూల్‌లో ఉండి వారిని తిరిగి సురక్షితంగా భూమికి చేర్చడానికి సహకరించారు. లూనార్ మాడ్యూల్ చంద్రుడి ఉపరితలంపై ఉన్న సీ ఆఫ్ ట్రాన్‌క్విలిటీ అనే ప్రాంతంలో దిగింది.ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రుడిపై దిగిన 20 నిమిషాల తర్వాత కొలిన్స్ అడుగుపెట్టాడు. 'ఇది మనిషిగా ఒక చిన్న అడుగు.. మానవాళికి మాత్రం భారీ గెంతు' అని ఈ సందర్భంగా ఆర్మ్‌స్ట్రాంగ్ గట్టిగా అరిచారు. చంద్రుడి ఉపరితలంపై దాదాపు రెండు గంటలు గడిపారు. అక్కడ అమెరికా జెండాను నాటారు. చంద్ర శిలలు, మట్టి నమూనాలను సేకరించి, ఫొటోలు తీసుకొని, ప్రయోగ పరికరాలను అక్కడ వదిలేసి తిరుగు ప్రయాణమయ్యారు. అక్కడ నుంచి బయలుదేరిన నాలుగు రోజుల తర్వాత జులై 24న పసిఫిక్ మహాసముద్రంలోకి అపోలో-11 సురక్షితంగా దిగింది.వ్యోమగాములు చంద్రుడి ఉపరితలం నుంచి సేకరించిన దాదాపు 21.5 కిలోల రాళ్లు, మట్టి నమూనాలను పరిశోధనల కోసం వివిధదేశాలకు నాసా పంపిణీ చేసింది. ఆస్ట్రోనాట్లు చంద్రుడిపై దిగడాన్ని టీవీల్లో ప్రత్యక్ష ప్రసారం చేయగా, ప్రపంచవ్యాప్తంగా 65 కోట్ల మంది దీన్ని వీక్షించినట్లు అంచనా. నాటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ టెలిఫోన్-రేడియో ట్రాన్స్‌మిషన్ ద్వారా వ్యోమగాములతో మాట్లాడారు. వైట్‌హౌస్ నుం చి చేసిన చారిత్రక ఫోన్‌కాల్ ఇది అని అభివర్ణించారు. అప్పట్లో వాళ్లు ఉపయోగించిన గైడెన్స్ సిస్టమ్ కేవలం 64 కేబీ మెమరీ ర్యామ్‌తోనే పనిచేయడం గమనార్హం. అంటే, మన స్మార్ట్ ఫోన్‌లోని ఉన్న మెమరీ కంటే చాలా తక్కువ. అప్పుడప్పుడే టెక్నాలజీ ఓనమాలు నేర్చుకుంటున్న సమయంలో నాసా ఏకంగా మనిషిని చంద్ర మండలంపై పంపిందంటే సాధారణ విషయం కాదు.... ఆర్మ్‌స్ట్రాంగ్ మొదటిసారి చంద్రుని ఉపరితలంపైకి అడుగుపెట్టినప్పుడు, అతను ప్రముఖంగా ఇలా అన్నాడు: "ఇది మనిషికి ఒక చిన్న అడుగు, మానవజాతికి ఒక పెద్ద ఎత్తు." ఇది ప్రపంచవ్యాప్తంగా 530 మిలియన్ల మంది వీక్షకులకు ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. అపోలో 11 అంతరిక్ష పోటీలో యుఎస్ విజయాన్ని సమర్థవంతంగా నిరూపించింది, 1961లో అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నెడీ ప్రతిపాదించిన జాతీయ లక్ష్యాన్ని నెరవేర్చడం ద్వారా , దశాబ్దం ముగిసేలోపు "చంద్రునిపై మనిషిని దింపడం మరియు భూమికి సురక్షితంగా తిరిగి రావడం". కాలిన్స్ మరియు ఆల్డ్రిన్‌లతో పాటు, ఆర్మ్‌స్ట్రాంగ్‌కు ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ ద్వారా ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడం లభించింది మరియు 1969 కొలియర్ ట్రోఫీని అందుకున్నారు . ప్రెసిడెంట్ జిమ్మీ కార్టర్ అతనికి 1978లో కాంగ్రెషనల్ స్పేస్ మెడల్ ఆఫ్ ఆనర్‌ను అందించాడు , అతను 1979లో నేషనల్ ఏవియేషన్ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి ప్రవేశించబడ్డాడు మరియు అతని మాజీ సిబ్బందితో కలిసి 2009 లో కాంగ్రెషనల్ గోల్డ్ మెడల్ అందుకున్నాడు.అతను 1971లో నాసా నుండి వైదొలిగిన తర్వాత, ఆర్మ్‌స్ట్రాంగ్ 1979 వరకు సిన్సినాటి విశ్వవిద్యాలయంలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో బోధించాడు . అతను అపోలో 13 ప్రమాద పరిశోధనలో మరియు రోజర్స్ కమిషన్‌లో పనిచేశాడు , ఇది స్పేస్ షటిల్ ఛాలెంజర్ విపత్తును పరిశోధించింది. ఆగష్టు 25, 2012లో ఆర్మ్‌స్ట్రాంగ్ 82 సంవత్సరాల వయస్సులో కరోనరీ బైపాస్ సర్జరీ వల్ల ఏర్పడిన సమస్యల కారణంగా మరణించాడు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు సత్వర లబ్ది సమకూరేల చర్యలు చేపట్టండి

## -వర్దిల్లు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతీ

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం , ఆగస్టు 04 :**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అహర్నిశలు శ్రమించిన ఉద్యమకారులకు సంక్షేమ పథకాల ను చేరేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు లను వర్దిల్లు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతీ కోరారు మంగళవారం మంథని పట్టణంలోని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో జరిగిన వర్దిల్లు తెలంగాణ ఉద్యమ సంస్థ ద్వి దశాబ్ది సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండేలా మారుతి మాట్లాడుతూ 2006 వ సం. లో ఆవిర్భావమైన ఈ ఉద్యమ సంస్థ ప్రతినిధి బృందం రానున్న రెండు మూడురోజుల వ్యవధి తో ముఖ్యమంత్రి.,ఐటి శాఖా మంత్రి తో బాటుగా కే కే నేతృత్వం లోని కమేటీ సభ్యుల తో ప్రాతినిధ్యం చేయనున్నామన్నారు.ఇరువది వసంతాల ఉత్సవం జరుపుకొనున్న సందర్భంగా మంథని నియోజకవర్గం లో పోరుబాట పట్టిన ఉద్యమ కారులను స్వాగతిస్తున్నమన్నారు..ఉద్యమకారుల ఐక్య విన్నపం గా సబండ వర్గీయుల మహ జన వినతి పతాక గా మంథని చౌరస్తా లో పోస్టర్ల ఆవిష్కరణ చేస్తున్నామనీ ఈ సందర్భంగా ఫోటో ఎగ్జబిషన్ బహిరంగ సభకు ఏర్పాట్లు కొనసాగుతున్నయన్నారు.ఉద్యమం లో అలసిపోయి నేటి గమనం లో సోలసి పోయినా రాష్ట్ర పోరాట శ్రేణులకు సత్వరమే ప్రయోజనాలు కలిపించేలా ముందు కేగుతామని వర్దిల్లు తెలంగాణ ఉద్యమ సంస్థ వ్యవస్థాపక అధ్నక్షులు కొండేల మారుతీ కోరారు. బుధ, గురు శుక్రవారం రోజులు లో నిర్వహించే ఉద్యమకారుల సంక్షేమ బావుటా లో మంథని నియోజకవర్గ స్థాయి ఉద్యమ కారులు పాల్గొని సంఘీభావం గా నిలవాలన్నారు. ఈ క్రమంలో పలువురు వ్యక్తులు పాల్గొని మద్దతు ప్రకటించారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవం

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం , ఆగస్టు 04:**

మంథని పట్టణంలోని అంగన్వాడి 11వ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రసన కార్యక్రమాన్ని చేపట్టారు. తల్లులకు తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కరుణశ్రీ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# టి వర్క్స్ క్రీడలలో చాంపియన్ గా నిలిచిన జెడ్పిహెచ్ఎస్ గుంజపడుగు పాఠశాల

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం , ఆగస్టు 04:**

మంథని క్రీడామైదానంలో గత వారం రోజులుగా టి ఫైబర్, డ్రీమ్ స్టార్ట్ రైస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ క్రీడాంశాలలో జెడ్పిహెచ్ఎస్ గుంజపడుగు పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. కబడ్డీ, కోకో, క్యారమ్,చెస్ లలో విజయం సాధించి గ్రౌండ్ గేమ్స్ లో మండల ఓవరాల్ చాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు.శ్రీలక్ష్మీ భారతి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. బహుమతులు పొందిన విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఫిజికల్ డైరెక్టర్ సమ్మయ్య , ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు అభినందించారు.

GENERAL NEWS
05 బుధవారం ఆగస్టు 2026
10
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

# అండర్‌బ్రిడ్జ్‌లలో వర్షపు నీటి సరైన పారుదల ఏర్పాటు, అండర్‌బ్రిడ్జ్‌లపై షెడ్ కవర్ల నిర్మాణం కొరకు అభ్యర్థన

## రైల్వే నెంబర్ అన మాస శ్రీనివాస్

ప్రజా వీక్షణం , గోదావరిఖని :

సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని రైల్వే అండర్‌బ్రిడ్జ్‌లలో నీరు నిలిచిపోవడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మీద అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ శ్రీ వాస్తవ్ కి డివిజనల్ రైల్వే నెంబర్ అనమాస శ్రీనివాస్ జీన్స్ మెమోరండం ఇవ్వడం జరిగినది రామగుండం, ఓదెల కోత్తపల్లి మంచిర్యాల మరియు సమీప ప్రాంతాల మధ్య ప్రయాణించే ప్రజలు మరియు వాహనాల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే నిర్మించిన అండర్‌బ్రిడ్జ్‌లు వర్షాకాలంలో ఉపయోగించడానికి కష్టంగా మారాయి. నీరు బయటకు వెళ్ళడానికి సరైన పారుదల వ్యవస్థ లేకపోవడం వల్ల ఈ అండర్‌బ్రిడ్జ్‌ల లోపల వర్షపు నీరు నిలిచిపోతోంది. దీని ఫలితంగా, పాదచారులు, ద్విచక్ర వాహనాలు, కార్లు, అంబులెన్సులు మరియు ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది, దీనివల్ల అసౌకర్యం మరియు భద్రతాపరమైన ఆందోళనలు తలెత్తుతున్నాయి. ప్రతి వర్షానికి ఈ అండర్‌బ్రిడ్జ్‌లు నీట మునిగి ఉంటే, వాటిని నిర్మించిన ఉద్దేశ్యం నెరవేరదు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మరియు ఈ విషయంపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు.అందువల్ల, మేము మిమ్మల్ని వినయపూర్వకంగా అభ్యర్థించేదేమంటే:అండర్‌బ్రిడ్జ్‌ల లోపల వర్షపు నీరు నిలవకుండా ఉండేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.వర్షపు నీరు నేరుగా లోపలికి రాకుండా తగ్గించడానికి ప్రతికూల వాతావరణ పరిస్థితులలో ప్రయాణికులను రక్షించడానికి అండర్‌బ్రిడ్జ్‌లపై షెడ్ కవర్లను నిర్మించాలి అని కోరారు.



# 26వ డివిజన్‌లో వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ ఆగస్టు 04( ప్రజా వీక్షణం )

కరీంనగర్ నగరంలోని 26వ డివిజన్ సుభాష్ నగర్‌లో భారీ వర్షాలకు ఓ ఇంటిలోకి వరద నీరు చేరిన ఘటనపై నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మంగళవారం సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటిలోని వరద నీటిని తొలగించే పనులను పర్యవేక్షించి, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి సమస్యలపై వెంటనే స్పందించాలని మేయర్ ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ రాజ మనోహర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శీర్షిక: ఉత్తరాఖండ్‌కు చెందిన తప్పిపోయిన మహిళను భద్రంగా గుర్తించిన కరీంనగర్ రూరల్ పోలీసులు

కరీంనగర్ రూరల్ మండలం 04( ప్రజా వీక్షణం )

ఇరుకుల గ్రామ శివారులో ఒంటరిగా సంచరిస్తున్న ఉత్తరాఖండ్‌కు చెందిన మహిళను కరీంనగర్ రూరల్ పోలీసులు భద్రంగా గుర్తించి రక్షించారు. సమాచారం అందుకున్న వెంటనే ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని మహిళను తమ ఆధీనంలోకి తీసుకుని విచారించారు. విచారణలో ఆమె ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన రూపా రాథోర్ (35)గా గుర్తించారు. కుటుంబ కలహాల కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయి వివిధ వాహనాల్లో ప్రయాణిస్తూ కరీంనగర్ చేరుకున్నట్లు ఆమె తెలిపింది. మహిళ వివరాల ఆధారంగా కుటుంబ సభ్యులను సంప్రదించగా, ఆమె అదృశ్యంపై ఇప్పటికే ఉత్తరాఖండ్‌లో మిస్సింగ్ కేసు నమోదైనట్లు తెలిసింది. ప్రస్తుతం మహిళను భద్రతార్థం కరీంనగర్ శక్తి కేంద్రంలో ఉంచినట్లు, కుటుంబ సభ్యులు లేదా ఉత్తరాఖండ్ పోలీసులు వచ్చిన అనంతరం చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి వారికి అప్పగిస్తామని ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.




# తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ సార్

**-తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది**

**-నేడు తెలంగాణా జాతిపిత ప్రొపెసర్ జయశంకర్ సార్ జయంతి**

తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్.. తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదు.తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ సార్ తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత మన ప్రొఫెసర్ స్వర్గీయ కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్టు 6 న వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం అక్కంపేటలో జయశంకర్ విశ్వబ్రాహ్మణ కులం లో జన్మించారు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత్‌రావు. ఆయనకు ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోయాడు.. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్– ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు.అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమ్జన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే జిల్లాలో విప్లవ విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా అప్పట్లో పేరుండేంది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమ్జన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవడం సర్వసాధారణమే కానీ ఒక అధ్యాపకుడే తన విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని పేరుపెట్టి పిలవడం ఒక్క జయశంకర్ కే సాధ్యం అంటూ ఆయనకు తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రముఖ సాహితీవేత్త రామశాస్త్రి కన్నీళ్లపర్యంతమయ్యారు. జయశంకర్ విద్యార్థుల్లో అనేక మంది దేశవిదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రొఫెసర్ కే. సీతారామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్. తెలంగాణా ఉద్యమంలో 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు. కె.సి.ఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు. అబ్ తొ ఏక్ హీ ఖ్వాయిష్ హై, వొ తెలంగాణ దేఖ్‌నా ఔర్ మర్‌జానా' (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి, తర్వాత మరణించాలి) అని అనేవాడు.విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తిచేయడంలో ఆయన పాత్ర మరవలేనిది. విద్యార్థి దశ నుంచే తెలం'గానం'ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలోకి ఉరికి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించారు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు. తెలంగాణ డిమాండ్‌ను 1969 నుంచి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసాడు.తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్ప అందుకున్నది. ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట శీలి.ఉస్మానియాను తలుచుకుంటే తెలంగాణ వాడినైనందుకు గర్వంతో ఛాతి ఉబ్బుతుంది. ఎన్నెన్ని పోరాటాలకు, ఆరాటాలకు అది వేదికైంది చెప్పు.. అందరికీ ఉస్మానియా యూనివర్శిటీ అంటే చెట్లు కనిపిస్తయి.. కానీ మొన్నటికి మొన్న తెలంగాణ కోసం అమరులైన అనేక మంది విద్యార్థులు ఆ చెట్ల సాక్షిగా నాకు కళ్లముందే కదుల్తు కనిపిస్తరు. దు:ఖమొస్తది.. అయితే నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచే అదృష్టం ఎంతమందికి దక్కుతుంది. వాళ్లకు మరణం లేదు… అదే ఉస్మానియాలో డిసెంబర్ 9 ప్రకటన తర్వాత పిల్లలు జరుపుకున్న సంబరం నా జీవితంలో మర్చిపోలేని గొప్ప జ్ఞాపకం. కానీ వారి భవిష్యత్ కలలతో ఆడుకున్నది ఎవరు? వారి ఆశలతో ఆడుకుని… వారి శవాలపై ప్రమాణం చేసిన రాజకీయనాయకులకు వాళ్ల ఉసురు తగలకుండా పోతుందా'తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కాంక్ష గురించిమా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. యాచక దశ నుంచి శాసక దశకు తెలంగాణ రావాలి! మా తెలంగాణ మాగ్గావాలి..!!తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు.




# టీబీ రహిత భారతే మన లక్ష్యం: నందిగామలో ఎన్సీసీ క్యాడెట్ల భారీ అవగాహన ర్యాలీ

నందిగామ, ఆగస్టు 4 ( ప్రజా వీక్షణం ):

విజయవాడ 17వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సీసీ వారి పిలుపు మేరకు, ట్యూబర్కులోసిస్ (టీబీ) నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని 04-08-2026 న నందిగామలోని స్థానిక కాకాని వెంకటరత్నం కళాశాల ఎన్సీసీ క్యాడెట్లు కళాశాల ప్రాంగణం నుండి గాంధీ సెంటర్ వరకు ఘనంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో క్యాడెట్లు మాట్లాడుతూ.. టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని, ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే సమాజంలో టీబీ రహిత భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ డాక్టర్ పులి రజనీకాంత్ మరియు ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.




# వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

## సిపిఎం నాయకుడు దుర్గం దినకర్ డిమాండ్

ప్రజా వీక్షణం ,ఆసిఫాబాద్, ఆగస్టు 04




ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం నాయకులు దుర్గం దినకర్ ప్రభుత్వాన్ని కోరారు.వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని ఆయన ఆరోపించారు. వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను వెంటనే గుర్తించి, వారికి నష్ట పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, గుర్తు చేశారు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి నివేదికలు సమర్పించి నష్టపరిహారం అందే విధంగా చూడాలని అన్నారు.

# జన్నారం అటవీ పరిధి అధికారిని విధుల నుంచి తొలగించాలి

## అటవీ శాఖ అధికారి శాంతరాంను ఉమ్మడి జిల్లా నుంచి బదిలీ చేయాలి - తుడుం దెబ్బ నాయకుల డిమాండ్

తాండూర్: ప్రజా వీక్షణం

జన్నారం మండలంలో ఆదివాసీలపై జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న దౌర్జన్యాలపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే జన్నారం అటవీ పరిధి అధికారి లక్ష్మీనారాయణను విధుల నుంచి తక్షణమే తొలగించాలని, అటవీ శాఖ అధికారి శాంతరాంను ఉమ్మడి జిల్లా నుంచి వెంటనే బదిలీ చేయాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం తాండూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తాండూర్ మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు యాపల సమ్మయ్య,రాష్ట్ర కార్యదర్శి మండిగ రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మణికుమార్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను పరిరక్షించాల్సిన అధికారులు వారిపైనే అన్యాయంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఈ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత ఆదివాసీలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తే తుడుం దెబ్బ ఆధ్వర్యంలో జన్నారంలో వేలాది మంది ఆదివాసీలతో తుడుం మోతలు, పచ్చ జెండాలతో భారీ శాంతియుత నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధమైన మార్గాల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ఆదివాసీలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు కుర్సెంగ బాబురావు, ప్రధాన కార్యదర్శి బుర్స ప్రవీణ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు పశుల ధర్మయ్య, కొలవార్ సేవా సంఘం మండల అధ్యక్షుడు గొల్లిశెట్టి బాపు, నాయక్ పోడ్ సేవా సంఘం మండల అధ్యక్షుడు జైనేని బాపు, టెకం జేష్, ఉరడి వెంకటేష్, సాయి ప్రమోద్, అనిల్ గోలేటితో పాటు పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
SPORTS/ BUSINESS
05 బుధవారం ఆగస్టు 2026
www.prajaveekshanam.in



# కోహ్లీ లాంటి ప్లేయర్ మళ్లీ దొరకడు

## కోహ్లీపై రవిశాస్త్రి ప్రశంసల వర్షం

భారత క్రికెట్ దిగ్గజం క్రికెటర్‌పై మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ప్రశంసల వర్షం కురిపించారు. అలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మళ్లీ దొరకడం చాలా కష్టమని, అతను జట్టుకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అతను భారత జట్టుకు ఇన్ని సంవత్సరాలు ఆడటం దేశ క్రికెట్‌కు దక్కిన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరు అని అనుకుంటున్నారా? ఇంకెవరు కింగ్ విరాట్ కోహ్లీ.రవిశాస్త్రి మాట్లాడుతూ.. "ఇన్ని సంవత్సరాలుగా విరాట్ కోహ్లీ భారత క్రికెట్‌కు లభించడం అదృష్టమని, అతని లేకపోవడం అతని గొప్పతనాన్ని మరింతగా చాటిచెబుతుందని తాను నమ్ముతున్నానని, అతనిలాంటి ఆటగాడు భారత క్రికెట్‌కు మరెన్నడూ దొరకడని రవిశాస్త్రి అన్నారు." అని అన్నారు. అలాగే ఒక వ్యక్తి విలువ అతను ఉన్నప్పుడు కంటే, అతను లేకపోయిన తర్వాతే ఎక్కువగా అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. కోహ్లీ కూడా అలాంటి ఆటగాడేనని, అతను జట్టులో లేకపోవడం ద్వారా అతని గొప్పతనం ఎంతటిదో అభిమానులు, క్రికెట్ ప్రపంచం మరింతగా గుర్తిస్తాయని చెప్పారు.టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్లలో కోహ్లీ సాధించిన పరుగులు, ఎన్నో చారిత్రాత్మక విజయాల్లో పోషించిన పాత్ర, భారత జట్టును ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి జట్టుగా నిలబెట్టడంలో అతని కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని రవిశాస్త్రి కొనియాడారు. కోహ్లీ కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడు రవిశాస్త్రి భారత జట్టు హెడ్ కోచ్‌గా పనిచేశారు. ఈ ఇద్దరి కలయికలో భారత్ విదేశాల్లో చారిత్రాత్మక టెస్టు విజయాలు నమోదు చేయడంతో పాటు, ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించింది. అందుకే కోహ్లీ సామర్థ్యం, నాయకత్వం గురించి రవిశాస్త్రి చేసిన వ్యాఖ్యలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. రవిశాస్త్రి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# రహానేపై సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు

టీమిండియా మాజీ క్రికెటర్ అజింక్యా రహానేపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో అజింక్యా రహానే అజాత శత్రువని కొనియాడాడు. రహానే సగర్వంగా ఆట నుంచి నిష్క్రమించాడని కొనియాడాడు. అయినా రహానేకు భారత క్రికెట్‌లో అన్యాయమే జరిగిందని, రావాల్సిన గుర్తింపు రాలేదని పేర్కొన్నాడు. ఇటీవల అజింక్యా రహానే అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తన నిర్ణయాన్ని వెల్లడిస్తూ రహానే భావోద్వేగానికి గురయ్యాడు. రహానే రిటైర్మెంట్‌పై తాజాగా స్పందించిన గవాస్కర్.. రాహుల్ ద్రవిడ్ తరహాలోనే అతని సారథ్యానికి తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడ్డాడు. 'కెప్టెన్‌గా అజింక్యా రహానేకు అద్భుతమైన రికార్డ్ ఉంది. అతను 6 టెస్ట్‌లకు కెప్టెన్సీ చేస్తే.. నాలుగు విజయాలు సాధించాడు. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోనూ భారత్ అద్భుతమైన విజయాలు సాధించింది. కానీ అతనికి దక్కాల్సిన గుర్తింపు రాలేదు. అలాగే రహానే నాయకత్వానికి కూడా గుర్తింపు లభించలేదు. అయితే భారత క్రికెట్‌లో ఇది సర్వసాధారణం. జట్టు గెలిచినప్పుడు వ్యక్తిగత ప్రదర్శనలను కొనియాడటం.. ఓడినప్పుడు మాత్రం కెప్టెన్, కోచ్‌లను నిందించడం సాధారణమే.2021 ఆస్ట్రేలియా పర్యటనలో తొలి టెస్ట్‌లో టీమిండియా 36 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయం మూటగట్టుకుంది. ఆ తర్వాత కోచ్ రవిశాస్త్రితో కలిసి రహానే జట్టును మెరుగైన స్థితికి చేర్చాడు. ఆస్ట్రేలియాకు కంచుకోట లాంటి బ్రిస్బేన్ గబ్బా మైదానంలో భారత్‌కు చిరస్మరణీయమైన విజయాన్ని అందిచి సిరీస్ అందించాడు. వాస్తవానికి గబ్బా టెస్ట్‌కు స్టార్ ఆటగాళ్లంతా గాయాలు, వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేకుండా పోయారు. అయినా కుర్రాళ్లతో రహానే జట్టును అద్భుతంగా నడిపించి గొప్ప విజయాన్ని అందించాడు. రహానే నిస్వార్థమైన ఆటతీరుకు అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. అతను సగర్వంగా ఆట నుంచి వైదొలిగాడు. ఆటలో ఒక్క శత్రువు కూడా లేని క్రికెటర్లు నాకు తెలిసి అరడజను కంటే తక్కువమందే ఉంటారు. వారిలో రహానే ఒకడు'అని గవాస్కర్ పేర్కొన్నాడు.





# అత్యంత ఖరీదైన ప్లేయర్‌గా బెన్ స్టోక్స్

న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్ ఓటమి అనంతరం ఇంటర్నేషనల్ క్రికెట్?కు వీడ్కోలు పలికిన ఇంగ్లాండ్ మాజీ టెస్టు కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతున్నారు. జూన్ 2026లో ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి తప్పుకున్న 35 ఏళ్ల ఈ లెజెండ్ ప్లేయర్, క్రికెట్‌కు పూర్తిగా దూరం కావడం లేదని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ లీగ్‌లు, ఫ్రాంచైజీ టోర్నమెంట్లలో కొనసాగాలని నిశ్చయించుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించగానే నేరుగా కోచింగ్ లేదా కామెంట్రీ వైపు వెళ్లకుండా, యాక్టివ్ ప్లేయర్‌గానే మైదానంలో అడుగుపెట్టాలని ఆయన నిర్ణయించుకోవడం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ టీ20 లీగ్ బిగ్ బాష్ లీగ్లో ఆడేందుకు బెన్ స్టోక్స్ విపరీతమైన ఆసక్తి చూపిస్తున్నారు. కోడ్ స్పోర్ట్స్ నివేదిక ప్రకారం.. అనేక బీబీఎల్ ఫ్రాంచైజీలు ఈ స్టార్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టులోకి తీసుకునేందుకు తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఇందులో 2026/27 సీజన్ కోసం బెన్ స్టోక్స్‌ను సైన్ చేసే రేసులో సిడ్నీ సిక్సర్స్ అందరికంటే ముందుంది. ఇంగ్లాండ్ మాజీ వైట్-బాల్ కోచ్ మాథ్యూ మోట్ ప్రస్తుతం సిడ్నీ సిక్సర్స్ జట్టుతో ఉండటం వారికొక పెద్ద అడ్వాంటేజ్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌లోనే ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియాలో 2022 టి20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆనాడు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో స్టోక్స్ నాటౌట్‌గా 52 రన్స్ చేసి మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు. బెన్ స్టోక్స్‌కు బిగ్ బాష్ లీగ్ కొత్తేమీ కాదు. ఆయన గతంలో 2014/15 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరఫున ఆడి తన సత్తా చాటారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సిడ్నీ సిక్సర్స్‌తో పాటు హోబార్ట్ హరికేన్స్ కూడా స్టోక్స్‌ను దక్కించుకోవాలని ఆరాటపడుతోంది. క్రికెట్ టాస్మానియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే ఈ ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టు వైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రస్తుతం స్టోక్స్ తన హోమ్ కౌంటీ అయిన డర్హామ్ జట్టు తరఫున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో రాణిస్తున్నారు. ఈ భారీ డీల్ విలువ దాదాపు 600,000 ఆస్ట్రేలియన్ డాలర్లు ఉండవచ్చని సమాచారం. రాబోయే బీబీఎల్ సీజన్లలో కనీసం కొన్ని మ్యాచ్‌లకైనా స్టోక్స్ ఆడేలా ఒప్పందం కుదుర్చుకోవాలని క్రికెట్ ఆస్ట్రేలియా భావిస్తోంది. ఈ డీల్ గనుక పూర్తయితే, బిగ్ బాష్ లీగ్ చరిత్రలోనే అత్యంత భారీ ధర పొందిన విదేశీ క్రికెటర్‌గా బెన్ స్టోక్స్ ఆల్-టైమ్ రికార్డు సృష్టిస్తారు.



# ఐదేళ్ల ప్రయాణం చిరస్మరణీయం..

## టీమిండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్ భావోద్వేగం!

టీమిండియా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న టీ దిలీప్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా తన ప్రయాణం ముగిసిందని, ఈ ఐదేళ్లు తన జీవితంలో మధుర జ్ఞాపకంగా మిగిలిపోతాయని పేర్కొన్నాడు.హైదరాబాద్‌కు చెందిన టీ దిలీప్ 2021లో టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. తన హయాంలో జట్టులో అద్భుతమైన మార్పు తీసుకొచ్చాడు. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డ్‌ను ప్రవేశపెట్టి ఆటగాళ్లలో పోటీతత్వాన్ని పెంచాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత టీమిండియా ఫీల్డింగ్ ప్రమాణాలు పడిపోయాయి.ముఖ్యంగా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు ఘోర పరాజయాలను చవిచూడటంతో టీ దిలీప్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ పొడిగించలేదు. దాంతో అతని స్థానంలో శుభదీప్ ఘోష్ నూతన ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే దిలీప్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ పోస్ట్‌ను పంచుకున్నాడు. తనకు సహకరించిన కెప్టెన్లు, కోచ్‌లు, ఆటగాళ్లతో పాటు బీసీసీఐ కృతజ్ఞతలు తెలిపాడు.'ఈ ఐదేళ్ల ప్రయాణం గురించి చెప్పడానికి మాటలు సరిపోవు. టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌లో చేరే ముందే.. నా సర్వస్వం ఇవ్వాలని భావించాను. తొలి రోజు నుంచి అదే లక్ష్యంతో పనిచేశాను. ఫీల్డింగ్ కోచ్‌గా జట్టుతో ప్రయాణం చేయడం పట్ల నేను కృతజ్ఞుడినై ఉంటాను. ఫీల్డింగ్ మెడల్ అనేది మా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ మెడల్ ప్రదానం ద్వారా డ్రెస్సింగ్ రూమ్‌లో ఒక ఆహ్లాదకర వాతావరణం సృష్టించాం. ఫీల్డింగ్ కోచ్‌గా ఈ జ్ఞాపకాలు నా మదిలో ఎప్పటికి నిలిచిపోతాయి. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, 2026, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఆసియా కప్ 2023, 2025 ట్రోఫీలు గెలిచిన భారత జట్టులో నేను భాగమే. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023, వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ చేరిన జట్టులో కూడా ఉన్నాను. ఈ ప్రయాణం నాకెన్నో చిరస్మరణీయమైన జ్ఞపకాలను ఇచ్చింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన బీసీసీఐకి ప్రత్యేక ధన్యవాదాలు.నాపై నమ్మకం ఉంచి కొనసాగించిన రాహుల్ ద్రవిడ్, గౌతమ్ గంభీర్‌కు కృతజ్ఞతలు. ఈ ఇద్దరితో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్లుగా ఉన్న సమయంలో భారత క్రికెట్‌కు నా వంతు సేవ చేయడాన్ని గొప్పగా భావిస్తున్నా. ఈ ప్రయాణంలో నాతో ఉన్న ప్రతీ ఆటగాడు, కోచ్, సహాయక సిబ్బందిలోని ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు. ఇప్పుడిక ఈ అధ్యాయం ముగిసిపోయింది. నా ప్రయాణం మాత్రం కొనసాగుతోంది.'అని టీ దిలీప్ ఏమోషనల్‌గా రాసుకొచ్చాడు.

# కరుప్పు విడుదల సమయంలో ఆర్థిక ఇబ్బందులు



జ్యోతికి సమయానికి ఆదుకుందన్న సూర్య ఇటీవల 'కరుప్పు'తో విజయాన్ని అందుకున్నారు అగ్ర కథానాయకుడు సూర్య. అయితే ఈ సినిమా సమయంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అందించిన మద్దతును తాజాగా గుర్తు చేసుకున్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఈ అంశంపై మాట్లాడారు. కరుప్పు సినిమా విడుదలకు ముందు చివరి నిమిషంలో ఆర్థిక పరమైన, పంపిణీ సమస్యలు ఎదురయ్యాయి. ఆ సమయంలో సినిమాను థియేటర్లలో ప్రదర్శించడం కోసం అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చింది. అది మా కుటుంబానికి పెద్ద రిస్క్. కానీ, జ్యోతిక నాపై ఉంచిన నమ్మకమే నేను ధైర్యంగా ముందడుగు వేసేలా చేసింది. ఆ రిస్క్ విషయంలో ఆమె నాకు కొండంత అండగా నిలిచిందని సూర్య పేర్కొన్నారు. దీనిపై ఇదే ఇంటర్వ్యూలో జ్యోతిక స్పందిస్తూ.. ఆ సినిమా విషయంలో పూర్తి ఘనత సూర్యకే చెందుతుందన్నారు. నేను ఈ ప్రశంసను స్వీకరించను. మేము ఏ నిర్ణయమైనా కలిసే తీసుకుంటాం. పిల్లల పెంపకం విషయంలోనూ మేమిద్దరం ఎప్పుడూ ఒకే అభిప్రాయంతో ఉంటాం. ముందు మేం చర్చించుకుని తర్వాత పిల్లలకు వివరిస్తాం అని తెలిపారు. ఇక 'కరుప్పు' గురించి సూర్య మాట్లాడుతూ.. ఆర్.జే బాలాజీ ఈ ప్రాజెక్ట్ కోసం దాదాపు రెండున్నర సంవత్సరాలు కష్టపడ్డారని అన్నారు. ఈ సినిమా విజయం చాలా మంది జీవితాలను మార్చేసిందని తెలిపారు. ఫైనాన్షియర్లు కూడా సహకరించారని వెల్లడించారు. సూర్య, త్రిష ప్రధానపాత్రల్లో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూలు చేసి విజయాన్ని సొంతం చేసుకుంది.

# ఫౌజీ కోసం భారీ చార్మినార్ సెట్

## నిరంతరాయంగా షూటింగ్ కోసం ప్లాన్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామా ఫౌజీ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా చిత్రీకరణ కోసం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో చార్మినార్ సెట్ నిర్మిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా చార్మినార్ నేపథ్యంలో సన్నివేశాలు చిత్రీకరించాలంటే పాతబస్తీ ప్రాంతాన్నే ఎంచుకుంటారు. అయితే 'ఫౌజీ' బృందం మాత్రం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. గచ్చిబౌలి–లింగంపల్లి ప్రధాన రహదారిలోని పాత అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాంగణంలో అసలు చార్మినార్‌ను తలపించేలా భారీ సెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తోంది. నిజమైన కట్టడాన్ని పోలి ఉండేలా అత్యంత నైపుణ్యంతో ఈ సెట్‌ను రూపొంది స్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్‌కు ఉన్న అపారమైన అభిమానుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పాతబస్తీలో షూటింగ్ నిర్వహిస్తే వేలాది మంది అభిమానులు అక్కడికి చేరుకునే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని చిత్రబృందం భావించింది. షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రత్యేకంగా ఈ భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 3 నుంచి ప్రారంభమైన ఈ షెడ్యూల్ దాదాపు 25 రోజుల పాటు కొనసాగనుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నారని సమాచారం. ఈ దశ పూర్తయిన తర్వాత సినిమా చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్ స్పందిస్తూ, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే డిసెంబర్ 3న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్, టీ–సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాతో ఇమాన్వి టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయం కానుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చారిత్రక నేపథ్యం, విజువల్ గ్రాండియర్, ప్రభాస్ స్టార్‌డమ్ కలయికతో 'ఫౌజీ' భారతీయ సినీ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతోంది.

# శూర్పణఖ పాత్ర సంక్లిష్టమైనది: రకుల్




మునుపెన్నడూ చేయని శూర్పణఖ అనే కొత్త పాత్రతో 'రామాయణ' సినిమాలో అలరించడానికి రకుల్ ప్రీత్ సింగ్ సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఓ అభిమాని 'మీరీ పాత్రను అంగీకరించడానికి కారణమేంటని అడగ్గా.. దీనికి సామాజిక మాధ్యమాల వేదికగా బదులిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది రకుల్. శూర్పణఖ పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఆమెలోని సంక్లిష్టత. చరిత్ర తరచుగా ఆమెను కేవలం ఒకే ఒక్క ఘట్టం ద్వారా మాత్రమే గుర్తుంచుకుంటుంది. కానీ ఆమె కథ వెనుక అంతకు మించి ఎన్నో విషయాలు దాగి ఉన్నాయి. ఒక నటిగా ప్రేక్షకుల్లో ఇప్పటికే ఉన్న పాత ఆలోచలను, అభిప్రాయాలను మార్చేలా ఉండే వైవిధ్యమైన పాత్రలు చేయడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. అందుకే ఈ ఛాలెంజింగ్ పాత్రకు ఒకే చెప్పా. 'రామాయణ' థియేటర్లలోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు ఈ శూర్పణఖ పాత్రను ఒక కొత్త కోణంలో, విశాలమైన మనసుతో అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని ఆ పోస్ట్‌లో పేర్కొంది.



# డీప్‌ఫేక్ ఫోటోలపై మృణాల్ ఆగ్రహం

## తక్షణం తొలగించకపోతే చర్యలు

కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి సృష్టించే డీప్‌ఫేక్ ఫొటోలు సెలబ్రిటీలను ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. ఇప్పుడు నటి మృణాల్ ఠాకూర్ ఈ డీప్‌ఫేక్ బారిన పడ్డారు. ఇటీవల ఎక్స్‌లోని ఒక పేజ్‌లో మృణాల్ మార్ఫింగ్ ఫొటోలు కన్పించాయి. అవి క్షణాల్లో వైరల్‌గా మారాయి. తాజాగా వీటిపై నటి స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నా డీప్‌ఫేక్ ఫొటోలను క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చట్టవిరుద్ధం. ఇలాంటి పనులు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. తక్షణమే వాటిని తొలగించండి. లేదంటే న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మృణాల్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇకపై ఈ ఫొటోలను ఎవరు షేర్ చేసినా.. వారిపై కూడా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. గతంలో రష్మికతో పాటు పలువురు హీరోయిన్లు ఇలాంటి ఏఐ ఆధారిత డీప్‌ఫేక్ కంటెంట్ బారిన పడిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో కొందరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నాటి ఫొటోలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత హేయమైన చర్య అని అన్నారు. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా ఉండటానికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# సల్మాన్ రెమ్యూనరేషన్ ముఖ్యం కాదు

## మంచి సినిమా నిర్మించాలన్నదే లక్ష్యం

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలెంటెడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా సినిమాకు సంబంధించి వస్తున్న వార్తలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రంలో నటించేందుకు సల్మాన్ ఖాన్ తన పారితోషికాన్ని భారీగా తగ్గించుకున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలను సినిమా నిర్మాతలు తాజాగా ఖండించారు. ఆ ప్రచారమంతా పూర్తిగా నిరాధారమైనదని స్పష్టం చేశారు. ఇలాంటి ఊహాగానాలపై స్పందించడం కంటే, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభూతిని అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మేకర్స్ పేర్కొన్నారు. ఎస్‌విసి 63'గా పిలవబడుతున్న ఈ సినిమా ప్రస్తుతం అత్యంత కీలకమైన ముంబై యాక్షన్ షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. 2027 ఈద్ కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతుండగా, ఇందులో భాగంగా ఆగస్టు 6 నుంచి ముంబైలో భారీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. దాదాపు ఆరు వారాల పాటు సాగనున్న ఈ షెడ్యూల్‌లో మూడు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు వందలాది మంది జూనియర్ ఆర్టిస్టులతో కూడిన పెద్ద ఎత్తున క్రౌడ్ సీన్స్ చిత్రీకరించనున్నారు. సెప్టెంబర్ అంతటా ఈ షూటింగ్ కొనసాగనుండగా, అక్టోబర్ నాటికి యాక్షన్ పార్ట్ మొత్తాన్ని పూర్తి చేయాలని చిత్ర యూనిట్ టార్గెట్ పెట్టుకుంది. సల్మాన్ ఖాన్ స్టంట్స్‌తో పాటు జనాల మూవ్‌మెంట్ కూడా చాలా కీలకంగా ఉండే ఈ షెడ్యూల్‌లో ప్రముఖ నటి నయనతార కూడా యూనిట్‌తో చేరనున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా 120 కోట్లకు పైగా రెమ్యునరేషన్ తీసుకునే సల్మాన్ ఖాన్, ఈ సినిమా కోసం దానిని సుమారు 70 కోట్లకు తగ్గించుకున్నారని, నిర్మాత రఫీ కాజీతో ఉన్న స్నేహం కారణంగానే ఈ ఫీజు తగ్గింపు జరిగిందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే వీటిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేనప్పటికీ, ఇప్పుడు మేకర్స్ ఆ వార్తలను పూర్తిగా కొట్టిపారేశారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com